# ప్రధాని మోదీ ఖాతాలో అరుదైన ఘనత..

ఢిల్లీ: భారతదేశం రేపు (ఆగస్టు 15) 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ చారిత్రాత్మక ఎర్రకోటపై నుంచి వరుసగా 11వ సారి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, జాతిని ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఇంతకుముందు ఈ ఘనతను పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సాధించారు. నెహ్రూ దేశ మొదటి ప్రధానమంత్రిగా వరుసగా 11 స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగాలు చేశారు. ఈ సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు దాదాపు నాలుగువేల మంది ప్రత్యేక అతిథులను ఆహ్వానించారు. వీరిలో రైతులు, యువత, మహిళలు, అల్పాదాయ వర్గాలవారు ఉన్నారు. ప్యారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొన్న మొత్తం 117 మంది భారతీయ అథ్లెట్లు ఎర్రకోటలో జరిగే వేడుకల్లో పాల్గొననున్నారు. ప్రధాని మోదీ గురువారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఒలింపిక్ అథ్లెట్లను కలిసే అవకాశం ఉంది. వేడుకలకు హాజరయ్యే ప్రత్యేక అతిథులను 11 బృందాలుగా విభజించారు. వీరిలో వెయ్యిమంది మంది అతిథులు వ్యవసాయం, రైతు సంక్షేమ రంగానికి చెందినవారు. యువజన విభాగం నుంచి 600 మంది, మహిళా శిశు అభివృద్ధి నుంచి 300 మంది అతిథులు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి 300 మంది, గిరిజన శాఖ నుంచి 350 మంది అతిథులు హాజరుకానున్నారు. అతిథుల పూర్తి జాబితా...

విభాగం అతిథుల సంఖ్య

వ్యవసాయం , రైతు సంక్షేమం 1,000 మంది అతిథులు,యువజన వ్యవహారాలు 600 మంది,క్రీడా విభాగానికి సంబంధించినవారు 150 మంది,మహిళా, శిశు అభివృద్ధి శాఖ 300 మంది,,పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ 300 మంది,,గిరిజన వ్యవహారాలశాఖ 350 మంది,,పాఠశాల విద్య, అక్షరాస్యత రంగాలకు చెందినవారు 200 మంది,,,బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్/మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ 200 మంది,, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ నుంచి.. 150 మంది,నీతి ఆయోగ్‌కు చెందినవారు 1,200 మంది

## అసోం మెడికల్ కాలేజీ వివాదాస్పద అడ్వైజరీ రద్దు

మొదటి పేజీ తరువాయి

ఆస్పత్రి విడుదల చేసిన అడ్వైజరీలో.. 'మహిళా డాక్టర్లు, విద్యార్థినులు, సిబ్బంది నిర్మానుష్య ప్రాంతాలు, వెలుతురు తక్కువగా, జనాలు లేని ప్రాంతాలకు దూరంగా ఉండాలి. ఒంటరిగా ఉండకుండా చూసుకోవాలి. అత్యంత అవసరమైతే తప్ప రాత్రి సమయాల్లో హాస్టల్స్ విడిచి బయటకు వెళ్లవద్దు. ఒకవేళ వెళ్లాల్సిన పరిస్థితి వస్తే.. అధికారులకు సమాచారం అందించాలి. అనుమానాస్పద వ్యక్తులతో జాగ్రత్తగా ఉండండి. మర్యాద పూర్వకంగా మాట్లాడండి. ఏదైనా వేధింపుల సమస్య ఎదురైతే.. వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించండి" అని పేర్కొంది. ఈ అడ్వైజరీని డాక్టర్లు, విద్యార్థులు తీవ్రగా వ్యతిరేకించారు. అడ్వైజరీలో వాడిన పదజాలం తమను బాధించిదని కాలేజీలోని జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ తెలిపింది. తమను రూంలకే పరిమితం కావాలని చెప్పే బదులు భద్రతా ఏర్పాట్లు మెరుగుపర్చాలని డిమాండ్ చేశారు. క్యాంపస్‌లో లైటింగ్‌తో పాటు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా తమనుగా బాధించిన అడ్వైజరీని సైతం వెనక్కి తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. మొదట ఆస్పత్రిలో మహిళా సిబ్బంది ప్రయోజనాలను దృష్టిలో పెట్టకొని ఈ అడ్వైజరీ జారీ చేసినట్లు తెలిపినా.. విద్యార్థుల విమర్శల ఒత్తిడితో వెనక్కి తీసుకున్నట్లు సిల్చార్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ ప్రకటించింది. మరోవైపు.. కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ హత్యాచార ఘటన నేపథ్యంలో జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ).. దేశవ్యాప్తంగా అన్ని వైద్య కళాశాలలు, హాస్టల్స్‌లో ఉండేవారి భద్రత కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వైద్య కళాశాలలకు అడ్వయిజరీ జారీ చేసిన విషయం తెలిసిందే.

## భారత్ అమ్ములపొదిలో శత్రుభీకర 'కమికాజే' డ్రోన్లు

ఢిల్లీ: భారత్ అమ్ముల పొదిలోకి శత్రుభీకర 'కమికాజే' డ్రోన్లు చేరాయి. పూర్తిగా స్వదేశీ టెక్నాలజీ, స్వదేశీ ఇంజిన్ ఈ ఆత్మాహుతి డ్రోన్ లను నేషనల్ ఏరోస్పేస్ లాబొరేటరీస్ (ఎన్ఏఎల్) తయారు చేస్తోంది. భారతదేశం ఆవిష్కరించిన ఈ 'కమికాజే' డ్రోన్ లు యుద్ధరంగంలో కీలకంగా మారబోతున్నాయి.

వీటి ప్రత్యేకత ఏమిటంటే..?

మానవ రహిత ఈ వైమానిక విమానాల (కమికాజే డ్రోన్లు) ప్రత్యేకత ఏమిటంటే.. వెయ్యి కిలో మీటర్ల పరిధి వరకూ ప్రయాణించి శత్రువుల లక్ష్యాలపై దాడులు చేయగలవు. 120 కిలోల పేలుడు పదార్థాలను మోస్తూ గంటకు 180 కిలో మీటర్ల వేగంతో ప్రయాణించగలవు. ఒకేసారి అనేక డ్రోన్ లను ప్రయోగించి, రాడార్లు, శత్రువుల రక్షణ వ్యవస్థను అధిగమించి దాడులు చేయగలవు. భారత్ తయారు చేస్తున్న కమికాజే డ్రోన్ లు 2.8 మీటర్ల పొడవు, 3.5 మీటర్ల వెడల్పు రెక్కలు కలిగి ఉంటాయి. ఒకసారి ఆకాశంలోకి వెళ్తే తొమ్మిది గంటల వరకూ ప్రయాణించగలవు. నిర్దిష్టమైన లక్ష్యాలపై నిఘాతో క్రాష్ చేసి దాడులు చేయగలవు. వీటిలో 30 హార్స్ పవర్ ఇంజన్ ఉపయోగిస్తున్నారు. రిమోట్ కంట్రోల్ తో వీటిని నియంత్రిస్తూ లక్ష్యాలపై దాడులు చేయవచ్చు.

యుద్ధరంగంలో గేమ్ ఛేంజర్ లుగా ఈ డ్రోన్ లు

అప్రతిహతంగా సాగుతున్న ఉక్రెయిన్ %-% రష్యా యుద్ధంలో ఈ డ్రోన్ లను ఎక్కువగా ఉపయోగించారు. రష్యన్ పదాతి దళాల లక్ష్యంగా ఉక్రెయిన్ ఈ డ్రోన్ లను ప్రయోగించి మెరుగైన ఫలితాలను సాధించింది. కమికాజే ఆత్మాహుతి మిషన్లు మొదటి ప్రపంచ యుద్ధం%-% 2 ముగింపులో కనిపించాయి. జపాన్ వైమానిక దళం క్షీణించిన తర్వాత వారి పైలట్లు అమెరికా దాని మిత్ర రాజ్యాల విమానాలు, నౌకలపైకి సూసైడ్ మిషన్లు గా వీటితో దాడులకు పాల్పడ్డారు.

## స్వాతంత్ర్య వేడుకల్లో ఆత్మాహుతి దాడికి కుట్ర.. ఢిల్లీలో హై అలర్ట్

మొదటి పేజీ తరువాయి

ఉగ్ర ముప్పు పొంచి ఉన్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించడంతో ఢిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. జమ్మూలోని ఓ ఉగ్ర సంస్థ నుంచి ఇద్దరు ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి పాల్పడవచ్చని నిఘా వర్గాలకు సమాచారం అందింది. కేవలం ఆగస్టు 15 నాడే ఈ దాడి జరుగుతుందని చెప్పలేమని, పంద్రాగస్టు వేడుకల సందర్భంగా భద్రత పటిష్టంగా ఉండటంతో రెండ్రోజుల తర్వాత కూడా దాడి జరిగే ప్రమాదం ఉందని అధికారులు చెబుతున్నారు. ఉగ్రవాదుల సంభాషణలను నిఘా వర్గాలు వినడంతో ఈ విషయం బయటపడింది. ఇప్పటికే పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ పంజాబ్‌లోని గ్యాంగ్‌స్టర్లు, అతివాదులు, ఉగ్రవాదులతో స్థానికంగా జరిగే స్వాతంత్ర్య వేడుకలు, అమర్‌నాథ్ యాత్రకు ఆటంకం కలిగించేలా పథకాన్ని రచిస్తున్నట్లు కూడా భద్రతా వర్గాల చెబుతున్నాయి. ఇటీవల పరిణామాలను చూస్తే కథువా, దోడా, ఉధంపూర్, రాజౌరీ, పూంఛ్ జిల్లాల్లో ఉగ్ర కదలికలున్నట్లు భద్రతా బలగాలు చెబుతున్నాయి. కాగా జమ్మూలోని దోడా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో భద్రతా దళాలు ఒక ఉగ్రవాదిని మట్టుబెట్టాయి. అత్యాధునిక ఎం4 రైఫిల్‌ను స్వాధీనం చేసుకొన్నాయి. వీటితోపాటు మూడు బ్యాక్‌ప్యాక్ బ్యాగ్‌లను ఆ ప్రాంతంలో గుర్తించారు. మంగళవారం రాత్రి ఇక్కడి అక్రా అటవీ ప్రాంతంలోని నదీ పరీవాహక ప్రాంతంలో ఉగ్రవాదులు, భద్రతా దళాలకు మధ్య ఎన్‌కౌంటర్ మొదలైంది. అమెరికా తయారీ ఎం4 కార్బైన్‌ను ఇటీవల కాలంలో ఉగ్రవాదులు ఎక్కువగా వినియోగిస్తున్నారు. నాటో దళాలు వాడే ఎం16ఏ2కు ఇది తేలికపాటి రకం. 2.5 కేజీల బరువు ఉంటుంది. పొట్టి బ్యారెల్‌తో వేగంగా కదలడానికి అనువైంది. 2021లో అఫ్గానిస్థాన్ నుంచి అమెరికా దళాలు బిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలను వదిలి వెళ్లిపోయారు. వాటిని పాకిస్థాన్‌లోని ఉగ్ర సంస్థలైన లష్కరే, జైషేలు తాలిబన్ల నుంచి కొనుగోలు చేస్తున్నాయి. అవి గత కొంత కాలంగా మెల్లమెల్లగా పాక్ నుంచి కశ్మీర్‌లోకి చేరుతున్నాయి.

### మెరిసిపోతున్న కొండారెడ్డి బురుజు..

## పంద్రాగస్టు వేళ ప్రత్యేక అలంకరణ

మొదటి పేజీ తరువాయి

గల్లీ నుంచి ఢిల్లీ వరకూ తిరంగా వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. కర్నూలు జిల్లాలో కొండారెడ్డి బురుజుకు ప్రత్యేక స్థానం ఉంది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పురావస్తు శాఖ అధికారులు కొండారెడ్డి బురుజును విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. దీంతో త్రివర్ణ పతాక రంగులతో కొండారెడ్డి బురుజు మెరిసిపోతోంది. ఈ దృశ్యాన్ని తిలకించేందుకు నగర వాసులు, పర్యాటకులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. మరో పక్క స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏపీ సర్కార్ గ్రామ పంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిన విషయం తెలిసిందే. దీంతో గ్రామ పంచాయతీల్లోనూ ఘనంగా తిరంగా వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. గతంలో ఈ వేడుకలకు అతితక్కువ మాత్రమే కేటాయింపులు ఉండగా, తాజాగా డిప్యూటి సీఎం పవన్ కల్యాణ్ గ్రామ పంచాయతీల్లో ఈ వేడుకల నిర్వహణకు రూ.10వేల నుంచి రూ.25వేల వరకూ కేటాయింపు చేశారు.

## ఇవన్నీ మనలో జాతీయ భావాన్ని కల్పిస్తాయి: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

ఏపీ సీఎం చంద్రబాబు ప్రజలకు ముందుస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియాలో 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని ప్రస్తావించారు. "మహోజ్వల చరిత గల మన దేశ సమగ్రతను కాపాడడం మనందరి కర్తవ్యం. అందులో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపును అనుసరించి వరుసగా మూడో ఏడాది 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని జరుపుకుంటున్నాం. 'ఇంటింటా జాతీయ జెండా' అనే ఈ కార్యక్రమం మరింత విస్తరించడం ఆనందకర విషయం. మరీ ముఖ్యంగా... మన తెలుగువాడైన పింగళి వెంకయ్య రూపొందించిన త్రివర్ణ పతాకం జాతీయ జెండా రూపంలో ప్రతి ఇంటిపై ఎగరడం మనకు మరింత ప్రత్యేకం, గర్వకారణం. రేపు ప్రతి ఇంటిపై, ప్రతి కార్యాలయంపై మన మువ్వన్నెల జాతీయ జెండాను రెపరెపలాడించండి. అంతేకాదు, జాతీయ జెండాను మీ సోషల్ మీడియా పేజీలలో ప్రొఫైల్ పిక్ గా పెట్టుకోండి. ఇవన్నీ మనలో జాతీయ భావాన్ని కల్పిస్తాయి, స్ఫూర్తిని నింపుతాయి. అందరికీ 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు" అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

# రుషికొండ ప్యాలెస్ మీద బాబు కీలక నిర్ణయం!

మొదటి పేజీ తరువాయి

దానికి రిసార్ట్స్ గా వాడుకుందామా అంటే అది నివాస భవనం మాదిరిగా నిర్మించారు. పోనీ సదస్సులు సమావేశాలకు వినియోగిద్దామా అంటే అందులో ఒకటి రెండు కాన్ఫరెన్స్ హాల్స్ ఉన్నాయి కానీ మిగిలినవి విడిది కోసం ఏర్పాటు చేసినట్లుగానే డిజైన్ చేశారు. ఈ నేపధ్యంలో హెటల్స్ ఇతర బిజినెస్ సెక్టార్ కి అద్దెకి ఇవ్వాలని చూసినా దానికి ఏ మేరకు సరిపోతుంది అన్నది చూడాల్సి ఉంది. ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చి రెండు నెలలు పై దాటింది కానీ రుషికొండ విషయంలో మాత్రం ఈ రోజుకీ ఒక నిర్ణయం తీసుకో లేకపోతోంది. ఇదిలా ఉండగా ఏపీ టూరిజం మీద చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మరోసారి రుషికొండ ప్యాలెస్ ప్రస్తావన వచ్చింది. రుషికొండ ప్యాలెస్ ని ఏ విధంగా ఉపయోగించుకోవాలి అన్నది ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. అయిదు వందల కోట్లతో రుషికొండ వద్ద ప్యాలెస్ ని గత ప్రభుత్వం నిర్మించిందని దానిని ముఖ్యమంత్రి నివాసం కోసం నిర్మించిందని అన్నారు. అందులో సగం బడ్జెట్ ని అయినా టూరిజం శాఖకు కేటాయించక పోవడం దారుణం అన్నారు. అయినా రుషికొండ ప్యాలెస్ ని ఎలా ఉపయోగిం చుకోవాలి అన్నది ఆలోచిస్తున్నామని అన్నారు. ఈ విషయంలో అందరి సూచనలు ఆలోచనలు పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకుందామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అంటే రుషికొండ ప్యాలెస్ ని టూరిజం ప్లేస్ గానే చూడాలన్నది ప్రభుత్వం ఆలోచనగా చెబుతున్నారు. దాంతో మరి కొద్ది రోజులలో ఆ విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని



అంటున్నారు. మరో వైపు చూస్తే ఏపీలో టూరిజం రంగం వైసీపీ హయాంలో పూర్తిగా దెబ్బ తిన్నదని చంద్రబాబు విమర్శించారు. కరోనా కంటే కూడా గత ప్రభుత్వం అసమర్థత కారణంగానే టూరిజం రంగానికి నష్టం వాటిల్లింది అని అన్నారు. వైసీపీ ప్రభుత్వం వైఖరి కారణంగా టీడీపీ అప్పట్లో చేసుకున్న కీలక టూరిజం ఒప్పందాలు అన్నీ కూడా వెనక్కి పోయాయని ఆయన ఆరోపించారు. ఈ రోజుకీ ఏపీలో టూరిజంలో ఆశించిన స్థాయిలో కొత్తగా పెట్టుబడులు రాలేదంటే అది గత ప్రభుత్వం నిర్వాకమే అని మండిపడ్డారు. ఇక తమ ప్రభుత హయాంలో కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్ అన్నది 20.6 శాతం వృద్ధి ఉంటే వైసీపీ ఏలుబడిలో అది కాస్తా 3.3 శాతానికి పడిపోయిందని అన్నారు. అంతే కాదు తమ ప్రభుత్వం అప్పట్లో ఏపీ పర్యాటక శాఖ అభివృద్ధి కోసం 880 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని అదే వైసీపీ ప్రభుత్వం చూస్తే

**కేవలం 213 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసిందని అన్నారు.**

తాము అప్పట్లో పెట్టుబడుల కోసం 190 సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంటే దాని ద్వారా 1,939 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తద్వారా 10,573మందికి ఉద్యోగాలు వచ్చాయని చంద్రబాబు గుర్తు చేశారు. అదే గత ప్రభుత్వం 117 ఒప్పందాలు చేసుకుంటే కేవలం 3 ప్రాజెక్టులు మాత్రమే కార్యరూపం దాల్చాయన్నారు. ఇలా వైసీపీ అన్ని విధాలుగానూ టూరిజం శాఖను భ్రష్టు పట్టించింది అని అన్నారు. టూరిజం అభివృద్ధి అనేది సామాన్య ప్రజలకు ఉపాధి కల్పనలో అత్యంత కీలకమైనదని బాబు అన్నారు అలాంటి ప్రాధాన్యతా కూడా రంగాన్నిగత వైసీపీ పాలకులు పూర్తిగా చేశారని చంద్రబాబు ఆక్షే నిర్వీర్యంపించడం విశేషం. రానున్న రోజుల్లో టూరిజం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై నిర్దిష్టమైన ప్రణాళికను రూపొందిస్తామని ఏపీని టూరిజం హబ్ గా మారుస్తామని ఆయన చెప్పుకొచ్చారు. మొత్తానికి ఒక్కో రంగం మీద చంద్రబాబు సమీక్ష చేస్తూ వైసీపీ చేసింది శూన్యమని తేలుస్తున్నారు. మరి దానికి టూరిజం మంత్రులుగా చేసిన అవంతి శ్రీనివాస్ ఆర్కే రోజాలే జవాబు ఇవ్వాల్సి ఉంటుందేమో.

# ప్రజా పాలన అంటే.. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనా..?

మొదటి పేజీ తరువాయి

ఓవైపు తెలం గాణ పల్లెల్లో పాలన పూర్తిగా పడకేసింది.. మరోవైపు పట్టణ ాల్లో పరిస్థితి అధ్వాన్నంగా మారింది.. ప్రజా పాలన అంటే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. అటు కేంద్రం నుంచి, ఇటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోవడంతో పంచాయతీలు తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. పాత పనులకు ఎనిమిది నెలలైనా బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయిన తాజా మాజీ సర్పంచ్‌ల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పారిశు ధ్యం, డ్రైనేజీ నిర్వహణ అధ్వాన్నంగా మారడంతో.. పల్లెల్లో ప్రజల జీవనం దినదిన గండంలా మారింది. దోమల మందుకు కూడా నిధులు లేకపోవడంతో పంచాయతీల్లో డెంగ్యూ, మలేరియా విజృంభిస్తున్నాయి. పంచాయతీలకు నిధులివ్వకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనా.. మీ ప్రజాపాలన అంటే.. ?? అని కేటీఆర్ నిలదీశారు.

1800 మాజీ సర్పంచ్‌లపై నిర్బంధాలు.. అక్రమ అరెస్టులు

నాడు.. బీఆర్ఎస్ పాలనలో ప్రతి నెలా పంచాయితీలకు ఠంచన్‌గా రూ.275 కోట్లు విడుదల చేశాం. నేడు.. పెండింగ్ బిల్లులు చెల్లించాలని అడిగిన పాపానికి 1800 మాజీ సర్పంచ్‌లపై నిర్బంధాలు.. అక్రమ అరెస్టులు. 15వ ఆర్థిక సంఘం నుంచి అందిన రూ.500 కోట్ల నిధులను గ్రామపంచాయతీలకు ఇంకెప్పుడు ఇస్తారు..? ఉపాధి హామీ పథకం, హెల్త్ మిషన్ నుంచి వచ్చిన రూ.2100 కోట్ల కేంద్ర నిధులను ఎందుకు దారి మళ్లించారు..? 12,769 పంచాయితీల్లో పేరుకుపోయిన విద్యుత్ బకాయిలే రూ.4305 కోట్లని అంచనా. వాటి పరిస్థితి ఏంటి..? అని కేటీఆర్ ప్రశ్నించారు.

పల్లెలపై కాంగ్రెస్ పాలనలో ఎందుకింత నిర్లక్ష్యం..

దేశానికే పట్టుగొమ్మలుగా భావించే పల్లెలపై కాంగ్రెస్ పాలనలో ఎందుకింత నిర్లక్ష్యం.. కాంగ్రెస్ పాలనలో.. పల్లెల్లో పాలన పూర్తిగా పడకేస్తే.. ఇక పట్టణాలు పెను సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. గ్రేటర్ తోపాటు.. రాష్ట్రంలోని 12 కార్పొరేషన్లు, 129 మున్సిపాలిటీల్లో కనీసం కార్మికులకు వేతనాలు కూడా చెల్లించలేని దుస్థితి. రాష్ట్ర బడ్జెట్ లో జీహెచ్ఎంసీకి అరకొర నిధులు కేటాయించడంతో.. మహానగరంలో అభివృద్ధి పనులు పూర్తిగా మూలనపడిన మాట వాస్తవం కాదా..? కాంగ్రెస్ చెప్పుకునే ప్రజాపాలనలో.. పల్లె ప్రగతికి పాతరేసి.. పట్టణ ప్రగతిని అడ్రస్ లేకుండా చేసిన మాట నిజం కాదా..? అని కేటీఆర్ అడిగారు.

మున్సిపాలిటీల్లో పెండింగ్ పనులకు మోక్షం లేదు..

మున్సిపాలిటీల్లో పెండింగ్ పనులకు మోక్షం లేదు.. కొత్త పనులకు ప్రణాళిక లేదు. నిధులు లేక పూర్తిగా నీరసించిన మున్సిపాలిటీల్లో కనీసం అత్యవసర మరమ్మత్తులకు కూడా పైసలు లేకపోవడం దుర్మార్గం కాదా..? వర్షాకాలంలో అధ్వాన్నంగా మారిన రోడ్లతో ప్రతినిత్యం అవస్థలు పడుతున్న ప్రజలకు ఏం సమాధానం చెబుతారు..? మున్సిపాలిటీల్లో రూ.1200 కోట్లకుపైగా ఉన్న పెండింగ్ బిల్లులను ఇంకెప్పుడు విడుదల చేస్తారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రే స్వయంగా పర్యవేక్షిస్తున్న మున్సిపల్ శాఖకే ఈస్థాయిలో నిధుల కొరత ఉంటే.. ఇక ఇతర శాఖల దుస్థితి ఏమిటి..? అని కేటీఆర్ మండిపడ్డారు.

ఆందోళనకు సిద్ధమవుతున్న మున్సిపల్ కాంట్రాక్టర్లు

ఆగష్టు 15 లోపు బకాయిలు చెల్లించకపోతే ఆందోళనకు సిద్ధమవుతున్న మున్సిపల్ కాంట్రాక్టర్ల కష్టాలను తీర్చే తీరిక ఈ ప్రభుత్వానికి ఉందా..? కనీసం కార్మికులకు వేతనాలు కూడా చెల్లించలేని దుస్థితి నుంచి పురపాలక శాఖను ఇప్పటికైనా గట్టెక్కించే ధైర్యం ఉందా..? మున్సిపాలిటీల్లో దెబ్బతిన్న రోడ్లు, పొంగిపొర్లుతున్న డ్రైనేజీల మరమ్మత్తులను యుద్ధప్రాతిపదికన చేపట్టే ఆలోచన ఉందా..? బీఆర్ఎస్ హయాంలో పదేళ్లు పచ్చగా కళకళలాడిన పల్లెలు, ప్రగతిపథంలో దూసుకుపోయిన పట్టణాలు.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సంక్షోభంలో కొట్టుమిట్టాడటం మీ అసమర్థతకు, పాలనా వైఫల్యాలకు నిలువెత్తు నిదర్శనం.. మీ చేతకానితనాన్ని తెలంగాణ సమాజం గమనిస్తోందనే విషయాన్ని మరిచిపోకండి అని కేటీఆర్ పేర్కొన్నారు.

# జగన్ ధీమాతో ఉన్నారా... తమిళనాడు ఎలక్షన్ రిజల్ట్ మాదిరి !?

మొదటి పేజీ తరువాయి

151 సీట్లు ఎక్కడ 11 సీట్లు ఎక్కడ. అయినా ఆయన ఫలితాలు వచ్చిన రోజు సాయంత్రమే మీడియా ముందుకు వచ్చి తమ రెస్పాన్స్ చెప్పారు. అలాగే రెండు రోజుల తరువాత నుంచి పార్టీ నేతలకు ధైర్యం చెబుతూ సమీక్షలు నిర్వహించారు. మరి జగన్ లో ఇంతటి ధీమాకు కారణాలు ఏంటి అన్న చర్చ అయితే సాగుతోంది. ఉమ్మడి ఏపీలో నుంచి చూసుకుంటే ఎపుడూ వన్ సైడ్ ఎలక్షన్ అన్నది లేదు. విపక్షానికి ప్రతిపక్ష హోదాని జనాలు తమ తీర్పు ద్వారా ఇచ్చేవారు. ఇక విభజన ఏపీలో చూస్తే 2014లోనూ అదే జరిగింది. కానీ 2019లో వైసీపీకి 50 శాతం ఓట్ల షేర్ తో 151 సీట్లను కట్టబెట్టారు. అపుడు 40 శాతం ఓటు షేర్ తో టీడీపీ 23 సీట్లను గెలుచుకుంది. అలా విపక్ష హోదాను టీడీపీకి జనాలు ఇచ్చారు అన్న మాట. అదే 2024 నాటికి వచ్చేసరికి మాత్రం టీడీపీ కూటమికి ఎవరూ ఊహించని విధంగా 164 సీట్లను అందించారు. ఇక జగన్ నాయకత్వంలో వైసీపీకి 11 సీట్లే ఇచ్చారు. అంటే విపక్ష హోదా కూడా గల్లంతు అయింది అన్న మాట. ఇంతలా దారుణంగా ఓటమి పాలు అయినా వైసీపీకి 40 శాతం ఓటు షేర్ అయితే దక్కింది. ఇక ఏపీలో చూస్తే రెండే పార్టీల వ్యవస్థ సాగుతోంది. కాంగ్రెస్ ఇపుడిపుడే పుంజుకునేది లేదు అని అంటున్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తప్పించి ఏపీలో ఆ పార్టీ బలం కూడదీసుకునేది లేదనే అంటున్నారు. ఈ నేపరకమైన విశ్లేషణలను చూసినపుడు వచ్చే ఎన్నికల్లోనూ టీడీపీ కూటమికి జగన్ కి మధ్యనే భారీ పోటీ ఉండే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఈ నేపధ్యం నుంచి చూసినపుడు జగన్ ధీమా ఏంటి అంటే టీడీపీ కూటమి సూపర్ సిక్స్ చేయలేదు, అదే సమయంలో డెవలప్మెంట్ చేయాలీ అంటే డబ్బులు పెద్ద ఎత్తున కావాలి, ఏదో పేరుకు సంపద సృష్టిస్తామని చంద్రబాబు అన్నా అదంతా ఈజీ కాదు, అప్పులు తెస్తే ట్రోల్స్ అవుతాయి. పైగా ఆ తిప్పలు కూడా వేరేగా ఉంటాయి. దాంతోనే టీడీపీ కూటమి ఫెయిల్ అయి 2029 నాటికి తమ చేతికి అధికారం దక్కుతుంది అని జగన్ అంచనా వేసుకుంటున్నారు అని టాక్.

దానికి ఉదాహరణగా తమిళనాడు ఎన్నికలను కూడా ఆయన తీసుకుంటున్నారు అని అంటున్నారు. ఇప్పటికి మూడున్నర దశాబ్దాల క్రితం తమిళనాడులో అంటే 1991 నుంచి 1996 మధ్యలో చూస్తే విపక్ష కరుణానిధి నేతృత్వంలోని డీఎంకే దారుణమైన ఓటమిని చవి చూసింది. జయలలిత నాయకత్వంలోని ఏఐఏడీఎంకే స్వీప్ చేసి పారేసింది. విపక్ష హోదా కూడా దక్కలేదు. అదే 1996కి వచ్చేసరికి మొత్తం రివర్స్ అయింది. డీఎంకే స్వీప్ చేసింది. ఆ లెక్కలే ఇపుడు జగన్ ని ఉత్సాహాన్ని ఇస్తున్నాయని అంటున్నారు. ఇంతకీ ఆ దారుణమైన ఓటమి అద్భుతమైన విజయాల లెక్కలు ఎలా ఉన్నాయో చూడాల్సిందే. 1991లో జరిగిన ఎన్నికల్లో ఏఐఏడీఎంకే ఏకంగా 59.8 శాతం ఓటు షేర్ తో 225 అసెంబ్లీ సీట్లను గెలుచుకుంది. ఇది మొత్తం 234 ఉన్న అసెంబ్లీలో కేవలం తొమ్మిది సీట్లు తక్కువగా సాధించిన విజయం. ఆ ఎన్నికల్లో డీఎంకేకు కేవలం రెండంటే రెండు సీట్లు మాత్రమే దక్కాయి. ఇక ఏఐడీఎంకేకు 160 సీట్లు వస్తే కూటమితో చేరిన కాంగ్రెస్ కి అరవై సీట్లు, ఐసీఎస్ కి ఒక సీటు దక్కాయి. డీఎంకే కూటమికి ఏడు సీట్లు వస్తే అందులో డీఎంకేకు రెండు, టీఎంకేకి రెండు, సీపీఎంకి ఒకటి, సీపీఐకి ఒకటి, జేడీకి ఒకటి దక్కాయి. ఇక ఇతరులలో చూస్తే పీఎంకేకు ఒకటి ఇండిపెండెంట్ కి ఒకటి దక్కాయి. ఈ ఎన్నికల్లో ఏఐఏడీఎంకే కూటమికి 59.8 శాతం ఓటు షేర్ దక్కితే డీఎంకే కూటమికి 30 శాతం ఓటు షేర్ మాత్రమే దక్కింది. మరి రెట్టింపు ఓటు షేర్ తేడా ఉన్నా 1996లో చూస్తే సీన్ మొత్తం రివర్స్ అయింది అదెలా అంటే 1996లో చూస్తే కనుక డీఎంకే కూటమి మొత్తం 234 అసెంబ్లీ సీట్లకు గానూ 221 సీట్లను గెలుచుకుని స్వీప్ చేసి పారేసింది. ఈ ఎన్నికల్లో డీఎంకే కూటమికి 53.77 శాతం ఓటు షేర్ దక్కింది. డీఎంకేకు 173 సీట్లు కూటమిలోని టీఎంసీకి 39,సీపీఐకి 7, ఏఐఎఫ్ బీకి 1 సీటు దక్కాయి. ఇక ఏఐఏడీఎంకే కూటమికి 27.08 ఓటు షేర్ తో కేవలం నాలుగే సీట్లు దక్కాయి. ఇందులో ఏఐఏడీఎంకేకి నాలుగు సీట్లు వస్తే కాంగ్రెస్ కి జీరో సీట్లు వచ్చాయి. అలాగే ఎండీఎంకే కూటమికి రెండు సీట్లు 7.89 శాతంతో దక్కాయి.

తమిళనాడు చరిత్రలో ఇంత దారుణమైన పరాభవం అన్నది రెండు సాగా, పీఎంకే అలియన్స్ కి 4.61 ఓటు షేర్ తో 4 సీట్లు, ఇతరులకు మూడు సీట్లు దక్కు రెండు కీలకమైన ప్రాంతీయ పార్టీలు ఎదుర్కొన్నాయి. అంతే కాదు మరో రెండు సార్లు అద్భుత విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఇపుడు ఆ లెక్కలతోనే జగన్ ధీమాగా ఉన్నారు అని అంటున్నారు. ఏపీ రాజకీయాలు కూడా తమిళనాడు మాదిరిగా రెండు ప్రాంతీయ పార్టీల చుట్టూ తిరగడంతో 2029 రిజల్ట్స్ ఎలా ఉంటాయో అన్న ఉత్కంఠ అయితే ఇప్పటి నుంచే ఉంది మరి.

## తెలంగాణ హెడ్ కానిస్టేబుల్‌కు అత్యున్నత రాష్ట్రపతి గ్యాలంటరీ పతకం

మొదటి పేజీ తరువాయి

పోలీస్, ఫైర్ సర్వీసెస్, హోంగార్డ్స్, సివిల్ డిఫెన్స్ అధికారులకు బుధవారం వివిధ పోలీస్ పతకాలను ప్రకటించింది. దేశవ్యాప్తంగా 1,037 మందికి గ్యాలంటరీ, సర్వీస్ మెడల్స్‌ను అందించనున్నారు. ఈ మేరకు ప్రకటించిన అవార్డు గ్రహీతల జాబితాలో తెలంగాణకు చెందిన హెడ్ కానిస్టేబుల్ చదువు యాదయ్య ఉన్నారు. అత్యున్నత రాష్ట్రపతి గ్యాలంటరీ పోలీస్ పతకం అందుకోనున్నది యాదయ్య ఒక్కరే కావడం విశేషం. తెలంగాణ పోలీస్ శాఖలో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ చదువు యాదయ్య 2022లో ఓ చోరీ కేసులో ఎంతో ధైర్యంగా వ్యవహరించారు. ఇషాన్ నిరంజన్, రాహుల్ చైన్ స్నాచింగ్, అక్రమ ఆయుధాలు సరఫరా చేసేవారు. వీరిని యాదయ్య ఎంతో సాహసం చేసి పట్టుకున్నారు. 2022 జులై 25న వీరు చోరీకి పాల్పడుతుండగా యాదయ్య అడ్డుకున్నారు. దుండకులు ఆయనపై కత్తితో దాడి చేసి, ఛాతిపై పలుమార్లు పొడిచారు. తనకు తీవ్ర రక్తస్రావమవుతున్నప్పటికీ ఆయన వారిని పట్టుకున్నారు. ఈ గాయాలతో ఆయన ఆసుపత్రి పాలయ్యారు. 17 రోజులు ఆసుపత్రిలోనే ఉండి చికిత్స తీసుకున్నారు. ఆయన ధైర్యాన్ని కేంద్రం కొనియాడింది. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్యాలంటరీ అవార్డును ప్రదానం చేయనున్నట్లు హోంశాఖ ప్రకటించింది. దేశవ్యాప్తంగా 1,037 మందికి పతకాలు ప్రకటించారు. ఇందులో 213 మందికి మెడల్స్ ఫర్ గ్యాలెంటరీ, 94 మందికి రాష్ట్రపతి విశిష్ఠ సేవా మెడల్స్, 729 మందికి పోలీస్ విశిష్ఠ సేవా పతకాలను అందించనున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో 46 మందికి పతకాలు దక్కగా... తెలంగాణ నుంచి 21 మందికి, ఏపీ నుంచి 25 మందికి పతకాలు దక్కాయి. తెలంగాణ నుంచి యాదయ్యకు రాష్ట్రపతి గ్యాలంటరీ పతకం, ఏడుగురికి మెడల్ ఫర్ గ్యాలంటరీ, ఇద్దరికి రాష్ట్రపతి విశిష్ఠ సేవా పతకం, 11 మందికి పోలీస్ విశిష్ఠ సేవా పతకాలు ఇవ్వనున్నారు.

## మళ్లీ డిప్యూటీ సీఎం పగ్గాలు..? మనీశ్ సిసోడియా సమాధానం ఇదే..!

మొదటి పేజీ తరువాయి

ఎట్టకేలకు విడుదలైన విషయం తెలిసిందే. ఈ కేసులో సుప్రీంకోర్టు సిసోడియాకు బెయిల్ ఇవ్వడంతో ఈ నెల 9న ఆయన విడుదలయ్యారు. అయితే, జైలు నుంచి విడుదలైనప్పటి నుంచి ఆయన మళ్లీ డిప్యూటీ సీఎం పగ్గాలు చేపడతారంటూ రాజకీయ వర్గాల్లో తెగ చర్చ జరుగుతోంది. దీనిపై సిసోడియా తాజాగా స్పందించారు. ఈ మేరకు జైలు నుంచి విడుదలైన అనంతరం తొలిసారి ఓ జాతీయ మీడియాకు సిసోడియా ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ ఇంటర్వ్యూలో ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి పగ్గాలు తిరిగి చేపట్టడం గురించి స్పందించారు. 'ఢిల్లీ డిప్యూటీ సీఎంగా తిరిగి బాధ్యతలు చేపడతారా..?' అని విలేకరు ఆప్ నేతను ప్రశ్నించారు. దీనికి సిసోడియా 'అలా చేయొచ్చు.. కానీ ఈ విషయంలో నేను తొందరపడను. ప్రస్తుతం అందరినీ కలవడంలో బిజీగా ఉన్నాను' అంటూ సమాధానమిచ్చారు. ఇక ప్రస్తుతం జైల్లో ఉన్న ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కూడా త్వరలోనే బయటకు వస్తారని సిసోడియా ఆశాభావం వ్యక్తం చేశారు. 'నేను జైలు నుంచి బయటకు వచ్చి నాలుగు రోజులే అయ్యింది. కేజ్రీవాల్ కూడా త్వరలోనే తిరిగి రానున్నారు. అరవింద్ జీ వచ్చాక నేను పార్టీ ప్రమోషన్‌లో ఉండాలా..? లేక ప్రభుత్వంలో ఉండాలా..? అనేది సీఎం, పార్టీ సీనియర్ నాయకత్వం నిర్ణయిస్తుంది' అని సిసోడియా స్పష్టం చేశారు. ఇక ఈ ఇంటర్వ్యూలో బీజేపీపై సిసోడియా తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని నెలల ముందు కూడా తాను జైలుకు వెళతానని అనుకోలేదన్నారు. తమ నాయకులను జైల్లో పెట్టి పార్టీని విచ్ఛిన్నం చేయడానికి బీజేపీ ప్రయత్నించిందని ఆరోపించారు.

# ఆందోళనల మాటున విధ్వంసం.. అల్లరి మూకలపై మండిపడ్డ షేక్ హసీనా

మొదటి పేజీ తరువాయి



నిరసనల పేరుతో కొంతమంది విధ్వంసం సృష్టిస్తున్నారని, అలాంటి వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని తాత్కాలిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆందోళనలతో ప్రధాని పదవికి రాజీనామా చేసి దేశం విడిచిపెట్టి భారత్ కు చేరుకున్న హసీనా తొలిసారిగా స్పందించారు. ఇలాంటి విధ్వంసకారుల వల్లే తన కుటుంబ సభ్యులు అందరినీ కోల్పోయానని, దేశం కోసం తన తండ్రి ప్రాణాలు ఇచ్చారని గుర్తుచేశారు. బంగ్లాదేశ్ వ్యవస్థాపక నేత, మాజీ ప్రెసిడెంట్ షేక్ ముజిబుర్ రెహ్మాన్ హత్యకు గురయ్యారని, ఆ తర్వాత తిరుగుబాటు పేరుతో తన కుటుంబ సభ్యులు అందరినీ అల్లరి మూకలు చంపేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. నాటి విధ్వంసానికి నిరసనగా ఆగస్టు 15న బంగబంధు, తన తండ్రి షేక్ ముజిబుర్ రెహ్మాన్ కు నివాళులు అర్పించాలని బంగ్లాదేశ్ ప్రజలను కోరారు. ఈమేరకు షేక్ హసీనా రాసిన మూడు పేజీల లేఖను ఆమె కుమారుడు సాజిబ్ వాజిద్ ట్వీట్ చేశారు. ఆందోళనల మాటున జరిగిన విధ్వంసంలో ప్రాణాలు కోల్పోయిన వారికి షేక్ హసీనా నివాళులు అర్పించారు. వారి కుటుంబాలకు సంతాపం తెలిపారు. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న అల్లర్లలో బంగబంధు స్మారక చిహ్నంగా కాపాడుకుంటూ వచ్చిన తన చిన్ననాటి ఇంటిని కూల్చేశారని వాపోయారు. ప్రపంచంలో పేరొందిన గొప్ప గొప్ప నేతలు ఎందరో బంగ్లాదేశ్ లో పర్యటించినపుడు ఆ ఇంటిని సందర్శించారని గుర్తుచేశారు. అలాంటి స్మారక చిహ్నాన్ని, స్వాతంత్ర సమరయోధుల స్మారకాలను కూల్చేశారని మండిపడ్డారు. ఈ విధ్వంసానికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని, తన దేశ పౌరులకు న్యాయం జరగాలని హసీనా డిమాండ్ చేశారు. అదేవిధంగా, ఆగస్టు 15ను సంతాప దినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని, బంగబంధు భవన్ వద్ద అమరవీరులకు నివాళి అర్పించాలని ప్రజలను కోరారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ప్రముఖ సంఘ సేవకులు

### తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తాలి

### బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు తుము కృష్ణారావు 5000/-

### ఆర్థిక సాయం అందజేచేశారు



(గౌతమ్ న్యూస్): శివంపేట్ మండల్ భీమ్లా తండా గ్రామపంచాయతీ పరిది లోని తౌర్య తండా కు చెందిన. జరుపుల పద్మ మాజీ వార్డ్ మెంబర్ ఉదయం అనారోగ్యం తో మరణించడం జరిగింది, భర్త రవి నాయక్ నూ పరామర్శించిన శివంపేట్ మండల్ సీనియర్ నాయకులు కృష్ణారావు,5000 వేల రూపాయలు, మరియు శివంపేట్ మండల్ ప్రముఖ సంఘ సేవకుడు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం తో పాటు ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు కూడా అంద చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ చెన్న నాయక్, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, నిరుడి కృష్ణ,శ్రీను నాయక్, భాస్కర్, విజేష్ నాయక్, దుర్గయ్య నాయక్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# గ్రామాలలో వ్యాపిస్తున్న విష జ్వరాలను అరికట్టాలి

### సులానగర్ పీహెచ్సీ వైద్యురాలికి వినతి పత్రం



టేకులపల్లి మన (గౌతమ్ న్యూస్): గ్రామాలలో వ్యాపిస్తున్న విష జ్వరాలను అరికట్టాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ టేకులపల్లి మండల కమిటీఆధ్వర్యంలో ఈరోజు సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, టేకులపల్లి మండలంలో వైరల్ జ్వరాలతో వందలాది మంది మంచం ఎక్కారన్నారు . నడవలేని స్థితన్నారు . జాయింట్ పెయిన్స్ ఏ నిత్యావసర పనులు కూడా చేసుకోలేని పరిస్థితిలో వున్నారన్నారు . ప్రభుత్వం, ఆరోగ్యశాఖ, పంచాయితీరాజ్ శాఖల నిర్లక్ష్యం, నిధుల లేమితో తగిన చర్యలు చేపట్టక పోవడమే దీనికి కారణమన్నారు . గ్రామాలలో, దోమలు విపరీతంగా పెరిగి ఈ వ్యాధులు వస్తున్నాయన్నారు. దోమల నివారణ జరిగిందని ప్రభుత్వాలు చెప్పిన మాటలు వట్టి కబుర్లు అని ఈ జ్వరాల లెక్కలే తెలియజేస్తున్నాయన్నారు అన్ని గ్రామాల్లో, వారానికి రెండు సార్లు ఫాగింగ్ చేయించాలన్నారు. ఆయిల్ బాల్స్ తయారుచేసి నీరు నిల్వ ప్రాంతాలలో వదలాలన్నారు . పీహెచ్సీలన్ని ఈ పనికి తక్షణమే పూనుకోవాలన్నారు శానిటేషన్ వర్క్ ను యుద్ధప్రాతిపదికగా చేయించాలన్నారు . దీనికి గాను గ్రామ పంచాయితీలకు అత్యవసరంగా విధులు విడుదల చేయాలన్నారు. ఇప్పటికే గ్రామ పంచాయితీలకు పాత బాకీలే విడుదల చేయక, పనులు చేయించిన వారు అరరి గోస పడుతున్నారన్నారు . ఖాళీ స్థలాలలో పిచ్చి మొక్కలను సాపుచేయాలన్నారు . నీరు నిల్వవుండే ప్రాంతాలను లేకుండా చేయాలన్నారు . తగిన మందులు, గ్రామాలలో హెల్త్ క్యాంపులు పెట్టి అందించాలన్నారు .వృద్ధాప్యంలో వున్న వారికి భోజన వసతి ఏర్పాటు చేయాలన్నారు . దోమ తెరలను విరివిగా అందించాలన్నారు . ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ జిల్లా నాయకులు గుగులోతు రామచందర్ పి వై ఎల్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు

### పులిమామిడి నవీన్ గుప్త



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): శివంపేట మండలం బిమ్లా తాండ పంచాయతీ పరిధిలోని తౌర్య తండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త జరుపుల రవి భార్య పద్మ అనారోగ్యంతో అకస్మాత్తుగా మరణించిన సంగతి తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఆ కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేసి ఆ కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు . నవీన్ గుప్త గారి వెంట కాంగ్రెస్ పార్టీ భీమ్లా తాండ అధ్యక్షుడు వెంకటేష్ నాయక్ గౌరీశంకర్ పాండ్యా రవీందర్ భాస్కర్ తాండావాసులు పాల్గొన్నారు

# నూర్ బాషా సంఘం అధ్యక్షుడికి సన్మానం



మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): నూర్ బాషా (ముస్లీం) సంఘం ఎన్నికల్లో అబ్దుల్ రబ్ విజయం సాధించగా బుధవారం మాజీ ఎమ్మెల్యే దివంగత నేత కొమిరెడ్డి రాములు నివాసంలో టిపిసిసి నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ రబ్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రోళ్ల హనుమాన్లు, న్యాయవాది ఎలుముల్లా రాంబాబు, బత్తుల ప్రసాద్, రైసోద్దీన్, ఖాజా అజీమ్, పెంట ప్రణయ్, అలిమ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ హైకోర్టుకు ఇద్దరు కొత్త న్యాయమూర్తులు





హైదరాబాద్(గౌతమ్ న్యూస్): తెలంగాణ హైకోర్టుకు కొత్తగా ఇద్దరు న్యాయమూర్తుల నియామకం జరిగింది. మధ్యప్రదేశ్ హైకోర్టు జడ్జిగా ఉన్న జస్టిస్ సుజయ్ పాల్, కొల్‌కతా హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ మౌసమీ భట్టాచార్యలు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానానికి బదిలీ అయ్యారు. ఈ మేరకు కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.కేరళ హైకోర్టు న్యాయమూరిశ్త జస్టిస్ అను శివరామన్‌ను కర్ణాటక హైకోర్టుకు బదిలీ చేశారు. సుప్రీంకోర్టు కొలీజియం గత నెలలో జస్టిస్ మౌసమీ భట్టాచార్య బదిలీకి సంబంధించి కేంద్రానికి సిఫారసు చేసింది. కాగా మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సుజయ్ పాల్ తనను బదిలీ చేయాలని కొలీజియానికి విన్నవించిన విషయం తెలిసిందే. సుప్రీం కోర్టు కొలీజియం సిఫార్సుల ఆధారంగా వీరి బదిలీకి రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

### ఏఐటీయూసీ డిమాండు!!




నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ నరసింహ డిమాండ్ చేశారు. బుధవారం వనపర్తి జిల్లా ఆఫీసులో ఏఐటియుసి జిల్లా విస్తృతం కౌన్సిల్ సమావేశం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే శ్రీరామ్ అధ్యక్షతన జరిగింది. నరసింహ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇతర రాష్ట్రాల్లో కాంట్రాక్టు ఉద్యోగులను పర్మనెంట్ చేస్తున్నారని తెలంగాణలోనూ అమలు చేయాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతన చట్టం ప్రకారం జీతాలు ఇవ్వడం లేదని, చట్టం ప్రకారం కనీస వేతనం ఇవ్వాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోర్టు తీర్పు చెప్పిన అమలు చేయకపోవడం సరికాదన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ కంపెనీల అనుకూల విధానాలను అనుసరించి కార్మిక లోకానికి అన్యాయం చేస్తున్నారన్నారు. దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి నిర్వీర్యం చేశారన్నారు. పారిశ్రామికవేత్తలకు, కార్పొరేట్ శక్తులకు లాభం చేకూరేలా రోజుకు 8 గంటలు ఉన్న పని దినాన్ని 12 గంటలకు పెంచారని విమర్శించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో 12 గంటల పని దినం అమలు చేస్తున్నారని, దేశవ్యాప్తంగా విస్తరించే ప్రమాదం ఉందన్నారు. కార్మికుల అభివృద్ధి సంక్షేమం నరేంద్ర మోడీ ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. కార్మిక పోరాటాలను ఉధృతం చేయడం ద్వారా మోడీ మెడలు వంచాలన్నారు. ఏఐటీయూసీ లో చెరి కార్మికులు హక్కులు సాధించుకోవాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు భరత్, జిల్లా అధ్యక్షులుకే శ్రీరామ్, కార్యదర్శి మోష, ఉపాధ్యక్షుడు శ్రీహరి, సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, రమేష్, రవీందర్, శ్యాంసుందర్, రఘు, కృష్ణవేణి, లక్ష్మమ్మ, ఆంజనేయులు, కృష్ణ, వరుణ్, ఎత్తంమహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు ఇచ్చిన హామీలు ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

### మోకుదెబ్బ నాయకుడు రమేష్ గౌడ్ డిమాండ్



నర్సంపేట(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ ఎన్నికల మేనిపెస్టో లో గీత కార్మికులకు ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. నర్సంపేట పట్టణం లో మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం పట్టణ అధ్యక్షులు గండి గిరి గౌడ్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్బంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికులకు ప్రమాదాలు జరుగకుండా ఇచ్చే కాటమయ్య రక్షణ కవచాలు వృత్తి చేసుకునే ప్రతి గీత కార్మికుడికి ఇవ్వాలన్నారు. ప్రమాదానికి గురై చనిపోయిన, శాశ్వత వికలాంగులకు ఇచ్చే ఎక్స్ గ్రేషియా 5 నుండి 10 లక్షలకు పెంచాలని పేర్కొన్నారు. గీత కార్మికులకు ప్రస్తుతం ఇచ్చే పెన్షన్ ఎలాంటి షరతులు లేకుండా 50 సంహాత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుడికి ఇవ్వాలన్నారు. తొలి బహుజన వీరుడు,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి లోగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం ఏర్పాటు తో పాటు ఆయన జయంతి ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తెలిపారు. వరంగల్ జిల్లా లో మోకుదెబ్బ ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గం, మండలం, గ్రామ, గ్రామాన ఈ నెల 18 నుండి 25 వరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అలాగే నర్సంపేట పట్టణం లోని పాపన్న విగ్రహం వద్ద ఈ నెల 25 న విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జయంతి నిర్వహిస్తున్నామన్నారు. పాపన్న గౌడ్ గౌడ కులానికే కాదు, బహుజనులందరికి నాయకుడన్నారు. బహుజన రాజ్యం కోసం నిజాం పాలకులపై పోరాడిన గొప్ప యోధుడని, తన ప్రాణాలు త్యాగం చేసిన వీరుడని ఆయన అభివర్ణించారు. పాపన్న గౌడ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి యువత రాజకీయాల్లోకి రావాలని రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మోకుదెబ్బ గౌరవ సలహాదారులు సొల్టీ సారయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు మద్దెల సాంబయ్య గౌడ్, బోడిగే మల్లేశం గౌడ్, జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి పుల్లూరి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కోశాధికారి మర్ద గణేష్ గౌడ్, యువజన సంఘము డివిజన్ అధ్యక్షులు ఏ రుకొండ కర్ణాకర్ గౌడ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, నర్సంపేట, నల్లబెల్లి, ఖానాపురం మండలాల అధ్యక్షులు జనగాం మల్లికార్జున్ గౌడ్, పెరుమాండ్ల రాజు కుమార్ గౌడ్, మేరుగు గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఆగస్టు 22 న ఛలో హైదరాబాద్

### సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రన్న



వరంగల్(గౌతమ్ న్యూస్): రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రన్న, గడ్డం సదానందంలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఖిలా వరంగల్ పడమరకోట చమాన్ లోని అమరవీరుల స్థూపం వద్ద సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో "కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 22న చలో హైదరాబాద్" కార్యక్రమం "వాల్ పోస్టర్స్" ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రన్న, గడ్డం సదానందంలు మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదప్రజలకు 10 సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు లేక ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటికీ దూరమయ్యారని, దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు నేటికీ ఉండడానికి సరైన ఇండ్ల స్థలాలు లేక, పక్క గృహాలు నిర్మించుకునే ఆర్థిక స్తోమత లేక అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తెలంగాణ ప్రజలకు ఎన్నో హామీలను ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న హామీల అమలుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూనుకోవాలని కోరారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి, ఇండ్ల నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, పోడు భూములకు పట్టాలిచ్చి, సాగు హక్కులనూ కల్పించాలని, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ఏడాదికి రూ? 12 వేలు కేటాయించాలని, మహిళల కు, వ్యవసాయ కార్మికు లకు ప్రక టించిన మహా లక్ష్మి, 12 వేల రూపాయల పెన్షన్ ను వెంటనే అమలు చేయాలని, బీడీ కార్మికుల, ఇతర పెన్షనుదారులకు రూ.4016 లు వెంటనే ఇవ్వాలని, అసంఘటిత రంగ కార్మికులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 22న ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చిందని, ఈ సందర్భంగా హైదరాబాదులో వేలాది మందితో ఇందిరా పార్కు వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి, జిల్లా నాయకులు మైదం పాణి,డివిజన్ సహాయ కార్య దర్శి అర్షం అశోక్, పి.డి.ఎస్.యు.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నర్సింహారావు, జిల్లా నాయకులు వంశీ, తదితరులు పాల్గొన్నా రు.

# పేదల స్వాధీనంలోని ప్రభుత్వ భూములను రెగ్యులరైజ్ చేయాలి




### ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

వరంగల్ (గౌతమ్ న్యూస్): పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించి పట్టాలు ఇచ్చి ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఎంసీపీఐ(యు) వరంగల్ నగర కమిటీ సమావేశం కామ్రేడ్ నల్లెల రాజేందర్ అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో వేలాది మంది పేదలు నిలువ నీడ కోసం ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని అనేక నిర్బంధాలను తట్టుకొని నివాసం ఉంటున్నారని గత ప్రభుత్వం వారిని విస్మరించిందని ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేసి ఆదుకోవాలని ఈ క్రమంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు పట్టాలు ఇచ్చి ఇండ్ల నిర్మాణానికి తక్షణమే డబ్బులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనరుల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి స్వాధీన పరుచుకోవాలని కోరారు. గత ప్రభుత్వం పేదలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలన్నారు. వరంగల్ నగర అభివృద్ధికి గత ప్రభుత్వం ఎన్నో ఆశాజనకమైన హామీ ఇచ్చి తుంగలో తొక్కిందని ఈ ప్రభుత్వమైనా నగర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రత్యేక నిధులు కేటాయించి ఇచ్చిన హామీ ప్రకారంగా రెండో రాజధానిగా తీర్చిదిద్దాలన్నారు.

### నగర సమస్యల పరిష్కారానికై క్యాంపెయిన్

వరంగల్ నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న అంతర్గత రోడ్లు డ్రైనేజీ చెత్తాచెదారం తదితర సమస్యల పరిష్కారం కోసం ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో వారం రోజులపాటు పర్యటనలు నిర్వహించి ఆగస్టు 20న స్థానిక అధికారులకు 22న మున్సిపల్ కమిషనర్ గారికి సమస్యలపై ఆందోళన నిర్వహించి మెమోరాండం ఇస్తామని నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ తెలిపారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర నాయకులు ఐతమ్ నాగేష్ మాలి ప్రభాకర్ ఎగ్గెని మల్లికార్జున్ అప్పనపురి నర్సయ్య నలివెల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా "సఖి" మహిళా మండలి వార్షికోత్సవ వేడుకలు








హైదరాబాద్(గౌతమ్ న్యూస్): సఖి జాతీయ మహిళా మండలి వార్షికోత్సవ సందర్భంగా హైదరాబాద్ మధుర నగర్ లోని సఖి కార్యాలయంలో బుధవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సఖి నేషనల్ వైస్ ప్రెసిడెంట్ నన్నక సీత అద్వర్యంలో కేక్ కట్ చేసి వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంచర్ల మంజుష శ్యామల సంధ్య గౌరీ మాధవి ప్రత్యూష రేఖ లక్ష్మి పద్మ లావణ్య శ్రీలత శిరీష నీరజ తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి...

### మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగ్యరాజ్...



మెదక్ (గౌతమ్ న్యూస్): అధికారం చేపట్టిన 8 నెలల వ్యవధిలోనే 19 కంపెనీలతో ఒప్పందం చేసుకొని రాష్ట్రానికి రూ. 73 వేల కోట్ల రూపాయల విదేశీ పెట్టుబడులు తీసుకురావడం ఆషామాషీ విషయం కాదని అది సీఎం రేవంత్ రెడ్డి కే సాధ్యమని ప్రజలకు మాట ఇస్తే తప్పని మనిషిగా, గొప్ప పరిపాలన దక్షుడిగా తనను తాను నిరూపించుకున్నాడని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్ద భాగ్యరాజ్ హర్షం వ్యక్తం చేశారు రేవంత్ రెడ్డి మాటల ముఖ్యమంత్రి కాదని చేతల ముఖ్యమంత్రి అని కొనియాడారు ఎన్నడూ లేని విధంగా తెలంగాణకు భారీగా విదేశీ పెట్టుబడును తీసుకురావడం రేవంత్ రెడ్డి సర్కార్ కి సాధ్యమైందని తెలిపారు భారీ పెట్టుబడులతో విదేశీ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకొని స్వదేశానికి తిరిగి వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి గారికి సాధారణ స్వాగతం పలుకుతున్నానని తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి పై బి ఆర్ఎస్ నేతలు బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని లేనియెడల తెలంగాణ ప్రజలే తగిన బుద్ధి చెప్తారని బుద్ద భాగ్యరాజ్ హితువు పలికారు

## మాజీ వార్డ్ మెంబెర్ కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన

### శివంపేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి



నర్సాపూర్(గౌతమ్ న్యూస్): శివంపేట్ మండలం భీమ్ల తండా గ్రామ పంచాయితీ పరిధిలోని థౌర్యా తాండకి చెందిన జరుపుల పద్మ మాజీ వార్డ్ మెంబర్ ఉదయం అనారోగ్యంతో మరణించడం జరిగింది. భర్త రవి నాయక్ ని ఓదార్చిన ఆపద్బాంధవుడు గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న శివంపేట్ మండల్ పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి వారి కుటుంబానికి 6000 రూపాలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శివంపేట్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, సత్తా గౌడ్,భిక్షపతి గౌడ్, రామచంద్రం గౌడ్, లక్ష్మీనారాయణ, శేఖర్ గౌడ్, సహదేవులు,కేశవులు, పాండ్యా మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

## జన్మదిన సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి..

### మాజీ మంత్రి కేటీఆర్ ని కలిసిన నరేష్ నాయక్...





నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారిని మరియు మాజీ మంత్రి కేటీఆర్ గారిని భీమ్లా తాండ యూత్ ప్రెసిడెంట్ నరేష్ నాయక్ మరిదాపూర్వకంగా తన జన్మదిన సందర్భంగా కలవడం జరిగింది. గత పది సంవత్సరాల కేసీఆర్ పాలన ఎంతో అభివృద్ధి కార్యక్రమాలను అందించడం జరిగిందని యూత్ ప్రెసిడెంట్ నరేష్ అన్నారు. కెసిఆర్ ప్రభుత్వ పాలన ప్రజలకు ఉచిత 24 గంటల కరెంటు మరియు రైతులకు 5 లక్షల రూపాయల రైతు బీమా అందించడం జరిగింది. కళ్యాణ లక్ష్మి పథకాలను కూడా పేదింటి ఆడపిల్లకు ఎంతోమందికి ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఇలాంటి పథకాలు కేవలం కేసీఆర్ ప్రభుత్వ పాలనతోటే సహజమని యూత్ ప్రెసిడెంట్ నరేష్ నాయక్ తెలిపారు. భీమ్లా తండా యూత్ ప్రెసిడెంట్ నరేష్ నాయక్ తన జన్మదినం సందర్భంగా కేసీఆర్ మరియు కేటీఆర్ గారిని ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవేందర్, సురేష్ ,రమేష్, దేవు, శ్రీను, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు..

## శివంపేట్ మండలానికి చెందిన వ్యక్తి

## సైబర్ క్రైమ్ ద్వారా 1,46,595/- మోస పోయాడు



శివంపేట్ (గౌతమ్ న్యూస్): మండలం లోని ఒక గ్రామానికి చెందిన వ్యక్తి సైబర్ క్రైమ్ ద్వారా మోస పోయాడు, ఒక గుర్తు తెలియని వ్యక్తి ఒక ఫోన్ నెంబర్ నుండి అతని ఫోన్ కి ఫోన్ చేసి మీకు పది లక్షల లోన్ వస్తుందని చెప్పగా అతన్ని నమ్మింది లోన్ కోసం ఇన్సూరెన్స్ , ప్రొసెస్ ఫీ చెప్పి ఫోన్ పే ద్వారా మొత్తం రూ 1,46,595 లో కాజేశారు. తర్వాత అతను మోసపోయానని గ్రహించి శివంపేట్ పోలీసు స్టేషన్ లో ఈ రోజు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అధె విధంగా మండల ప్రజలు సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగి ఉండాలని ఫోన్ లో అపరిచిత వ్యక్తు లకి ఓటీపీ లు చెప్పవద్దని అనవసరమైన అప్స్ /లింక్స్ ఇన్స్టాల్ చేయొకూడదని జాగ్రత్త గా ఉండాలని తెలిపినారు, ఒక వేళ మోసపోతే వెంటనే1930 కి కాల్ చేయాలని సూచించారు.

# 35వ సారీ రక్తదానం చేసిన బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు )

వరంగల్ (గౌతమ్ న్యూస్): వరంగల్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో సిటీ ఆర్మ్ రిజర్వ్ పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వరంగల్ జిల్లా , ఖానాపురం మండలం , రాగంపేట గ్రామానికి చెందిన కన్నె కుమారస్వామి - రామలీల దంపతుల పెద్ద కుమారుడు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ). రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అంటూ ఈరోజు తలసేమియా వ్యాధి తో బాధపడుతున్న చిన్నారుల కోసం మా యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో " ప్రపంచ అవయవదాన దినోత్సవం ( వరల్డ్ ఆర్గాన్ డొనేషన్ డే ) సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ సుబేదారి , హనుమకొండ లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం లో నేను 35వ సారి రక్తదానం చేయడం జరిగింది. నాతో పాటు 60 మంది రక్తదాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జరిగింది. నేను చేస్తున్న ఈ రక్తదాన చైతన్య కార్యక్రమంలో భాగంగా మీ అందరి సహాయ సహకారాలతో గత 19 సంవత్సరాలు నుండి నేను




స్వయంగా 35 సార్లు రక్తదానం చేయడం జరిగింది. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ , కర్ణాటక , ఢిల్లీ హర్యానా ఈ 5 రాష్ట్రాలలో 1,00,000 మందికి పైగా రక్తదానం పై అవగాహన కల్పించడం జరిగింది. నేను ఇప్పటి వరకు అత్యవసర సమయంలో ఉన్న వారి కోసం , తలసేమియా వ్యాధి తో బాధపడుతున్న చిన్నారుల కోసం 59 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. వివిధ అత్యవసర సమయంలో ఉన్న వారికి రక్తదాతల అందరి సహకారంతో 17,477 మంది కి ఉచితంగా రక్తం అందించడం జరిగింది. అదేవిధంగా ( కోవిడ్ - 19 ) కరోన సమయంలో ప్లాస్మాదానం పై అవగాహన కల్పించి , కరోన బారిన పడిన వారికి 235 మందికి ఉచితంగా ప్లాస్మా అందించడం జరిగింది. ఇప్పటి వరకు అవయవదానం పై 2 అవగాహన కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగింది. నాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ , ప్రోత్సహిస్తున్న వరంగల్ పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులకు , నా యొక్క గురువులకు , నా యొక్క యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులకు , రక్తదాతలకు , నా యొక్క మిత్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

# దేశానికి స్వతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు!!

### పేద ప్రజలను వెంటాడుతున్న పేదరికం!!

### ప్రభుత్వాలు మారిన మారని తలరాతలు!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): బ్రిటిష్ పాలకుల పరిపాలన అంతం అందిస్తూ భారతదేశానికి స్వాతంత్రాన్ని తెచ్చిపెట్టిన మహనీయుల త్యాగదనాలు, పుణ్యం ఫలితంగా 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా కన్నుల పండుగగా నిర్వహించడం చేతులు దులుపుకోవడం తప్ప ఈ దేశంలో కటిక






దరిద్రంతో తిండిగింజలు లేక పేద ప్రజలు ఆర్తనాల తో అలమటిస్తున్నప్పటికీ భారతదేశంలోని పేదరిక నిర్మూలన కార్యక్రమాన్ని రూపుమాపడంలో పాలక ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయి, స్వాతంత్ర దినోత్సవం వస్తే చాలు ఈ దేశం ప్రపంచంలోని ఇతర దేశాలతో పోటీ పడుతూ అభివృద్ధిలో దూసుకుపోతుందని ప్రసంగాలు చెప్పడం తప్ప ఈ భారతదేశంలో ప్రధానమైనటువంటి సమస్య పేదరికం, బాల కార్మిక వ్యవస్థ, జోగిని వ్యవస్థ, బిచ్చగాళ్ళ బిక్షాటన రూపుమాపలేక పోతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు, భారతదేశంలో ఎక్కడ కూడా పట్టణ ప్రాంతాలలో బిక్షగాలను ఏరి వేసే కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పినప్పటికీ బిక్షగాల బతుకులు బజారు బతుకులుగా మారిపోతున్నాయి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిక్షగాలకు డబ్బులు ఇవ్వకుండా వస్త్రం, ఆహారం పెట్టాలని పిలుపునిచ్చినప్పటికీ అది సాధ్యం కాలేకపోతుంది, ఎక్కడ చూసినా





ప్రపంచంలో ఏ దేశంలో లేని బిచ్చగాళ్లు భారతదేశంలో రోజురోజుకు సంఖ్య పెరిగిపోతుంది, బిచ్చగాళ్ళతో పాటు తినడానికి తిండి లేక ఉండడానికి ఇల్లు లేక కట్టడానికి బట్టలేక తల్లిదండ్రులు తమ తమ పిల్లలను హే బుద్దులు నేర్పవలసి సందర్భంలో బాలా కార్మికులుగా తయారు చేస్తున్నారు ,బాల కార్మికుల కోసం చట్టాలు ఉన్నప్పటికీ అమలు కావడం లేదు, బాల కార్మికులు బడిలో ఉండాలని ప్రచారాలకి ఆర్భాటాలకు ప్రభుత్వ అధికారులు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించలేకపోతున్నారు, వీరితోపాటు అనాధలైన వృద్ధులు



పాలన పాలన కరవై రోడ్ల పైన చలికి వర్షానికి, ఎండకు మగ్గుతున్నారు, నా అనే వాడు లేక ఈ దేశంలో సుమారు 50 లక్షల మంది వృద్ధులు మరో 20 లక్షల మంది బాల కార్మికులు, బిచ్చగాళ్ళు ఉన్నట్లు ప్రభుత్వం చేపట్టిన సర్వేల ద్వారా తెలుస్తుంది, ముఖ్యంగా భారతదేశంలో వ్యవసాయ రంగం ఎంతో అభివృద్ధి సాధిస్తున్నప్పటికీ ఆహార ధాన్యాలు తిండి గింజలు కరవై పోతున్నాయి, ఇతర దేశాలకు ఎగుమతి చేయడం వల్ల ఈ రాష్ట్రంలో ఈ దేశంలో రోజురోజుకు మానవుడు కనీసం మూడు పూటల తిండి తినడానికి బియ్యం దొరకని పరిస్థితి ఏర్పడుతుంది, వీటితోపాటు నిత్యవసర ధరలు మానవుడు ప్రతినిత్యం ఉపయోగించే కూరగాయలు ఆకుకూరల ధరలు ఆకాశాన్ని తాకాయి తిరుగుతున్న ధరల ను నియంత్రించలేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు, స్వాతంత్ర దినోత్సవం మొక్కుబడిగా జరుపుకోవడం చేతులు దులుపుకోవడం అలవాటుగా మారిపోతుంది, దేశానికి స్వతంత్రాన్ని పెంచి పెట్టిన మహనీయుల ఆత్మకు శాంతి చేకూరడానికి వాళ్ళ ప్రాణ త్యాగాలను గుర్తించి ఇప్పటికైనా పాలక ప్రభుత్వాలు దేశంలో నెలకొన్న దుస్థితిని రూపుమాపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు,

# స్వాతంత్ర్య దినోత్సవం



మెదక్ ,(గౌతమ్ న్యూస్):

భరతమాతకు విముక్తిని కల్పించిన స్వాతంత్ర్యం
ఎందరో వీరుల త్యాగ ఫలితం స్వాతంత్ర్యం
చీకటి జీవితాలకు వెలుగు రేఖ ఈ స్వాతంత్ర్యం
ఎందరో అమర వీరుల బలిదానం ఈ స్వాతంత్ర్యం
తెల్లవారి గుండెల్లో గుబులు రేపిన నా జెండా
సుభాష్ చంద్రబోస్ ఎగరేసిన జెండా
చల్లగా స్వరాజ్యం తెచ్చిన నా జెండా
వందనాలు వందనాలు నా తల్లి జెండా
ఎగురుతున్నది మువ్వన్నెల జెండా
వందేమాతరం మన నినాదం
జనగణమన మన జాతికి ఆదర్శం
బానిసత్వం నుండి సంకెళ్లు తెంపి
దేశాన్ని చిలుకలా స్వేచ్ఛగా ఎగిరింది
ఇది భారత ప్రజలకు పండగ రోజు



తీపి జ్ఞాపకాలను పంచుకునే రోజు
దేశం బాధిఖాన నుండి బయటపడ్డ రోజు
సమర యోధుల సహనానికి
నిదర్శనం నా స్వాతంత్ర్యం
ఉడుకు రక్తం ఉరకలు వేసి తెచ్చిన స్వాతంత్ర్యం
ఎందరో మహనీయులు మన్నులో కలిసి
వారి రక్తం ధారలుగా పోసి
స్వాతంత్ర్యం పొందిన నా భారతదేశం

భావి భారత నిర్మాతలకు నిదర్శనం నా దేశం
ఈ మహా సంగ్రామంలో వీరులైన
ఎందరో వీరులకు నా నమస్సుమాంజలి
భారత దేశ గర్వాన్ని చాటి చెప్పిన రోజు ఈ రోజు
నవ భారత నిర్మానానికి పునాది వేసిన రోజు ఈ రోజు
అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన రోజు ఈరోజు
అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు స్వామి
(ఎం .ఏ ,బి .ఇ డి )

## శంషాబాద్ మండల్ జూకల్ ఎర్ర కుంట తండా లో దారుణం జరిగింది

### శంషాబాద్ ఏ సి పి ని కలిసిన రాంబాల్ నాయక్

శంషాబాద్ (గౌతమ్ న్యూస్): రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ఎర్ర కుంట తండాకు చెందిన (లంబాడి) గిరిజన మైనర్ బాలికపై 13 సంవత్సరాల మైనర్ బాలికను నమ్మించి అత్యాచారం చేసీ, ఎవరికైనా చెప్తే చంపేస్తానని బెదిరించి గర్భం దాల్చే వరకు ప్రతిరోజు చిత్రహింసలకు గురిచేస్తూ అత్యాచారం చేసి అనంతరం కొత్తూరు లోని శ్రీనివాస ప్రైవేటు దవాఖానలో ఐదు నెలల గర్భవతిని చేసి కడుపు తీయించిన చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడు తున్న కూడా డబ్బుల ఆశతో ఆపరేషన్ చేసిన కొత్తూరు కు చెందిన నకిలీ డాక్టరు రంజిత్ పై కూడా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా అతని దవాఖానను సీజ్ చేయాలని, లంబాడి హక్కుల పోరాట సమితి డిమాండ్ చేస్తున్నది లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నది.




రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి వారిపైన ఎస్సీ ఎస్టీ ఆక్ట్ తోతోపాటు అత్యాచార నిరోధక చట్టం మరియు నిర్భయ చట్టం కింద కేసు నమోదు చేయాలని ప్రభుత్వం వెంటనే స్పందించాలని లంబాడకుల పోరాటం డిమాండ్, అత్యాచారం జరిగిన అమ్మాయిని పరామర్శించి షాపూర్ పోలీస్ స్టేషన్లో శంషాబాద్ ఏసీపీ అశోక్ కుమార్ ని కలిసి నిందితులు ఎవరైతే ఉన్నారో వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ తో పాటుగా ఫోక్సో యాక్ట్ కూడా బుక్ చేశామని ఏసిపి తెలియజేయడం జరిగిందనీ అదేవిధంగా వారిని అరెస్టు చేసీ కఠిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు.

## ఏఐటియుసి జిల్లా కౌన్సిల్ సభ్యుగా ఎన్నికైన బరిగెల భూపేష్ ని అభినందించిన

**ఏఐటీయూసీ శాశ్వత వేజ్ వర్డ్ సభ్యుడు ,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య.**



భద్రాద్రి కొత్తగూడెం(గౌతమ్ న్యూస్): జిల్లా కేంద్రమైన రామవరం పట్టణం కి చెందిన దివంగత సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మాజీ జాతీయ ఉపాధ్యక్షుడు, కొత్తగూడెం మున్సిపల్ మాజీ ప్రధమ వైస్ చైర్మన్ బరిగెల సాయిలు తనయుడు యువజన నాయకుడు బరిగెల భూపేష్ ని అభినందించిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, యూనియన్ సెంట్రల్ కార్యదర్శి మంగ వెంకట్, కార్పొరేట్ సెక్రెటరీ రమణమూర్తి, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వీరభద్ర తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ!!శే!! వాకిటి లక్ష్మారెడ్డి వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం..




**వాకిటి సునితాలక్ష్మారెడ్డి ఎమ్మెల్యే నర్సాపూర్ నియోజకవర్గం**

నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): నేడు ఉదయం 9గంటలకు చాముండేశ్వరి ఫంక్షన్ హాల్ (కంజర్ల యాదవ్ ఫంక్షన్ హాల్)వేదికగా ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి గారి ఆధ్వర్యంలో స్వర్గీయ లక్ష్మారెడ్డి గారి 25వ వర్ధంతి సందర్భంగా వారి స్మారకార్థం రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుంది, అనంతరం మధ్యాన్నం 12 గంటలకు విద్యా వికాస్ అవార్డుల కార్యక్రమం సునితాలక్ష్మారెడ్డి చేతులమీదుగా విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుంది ,కావున శ్రీ!! శే!! లక్ష్మారెడ్డి గారి అభిమానులు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసి లక్ష్మారెడ్డి గారి ఆత్మకి శాంతి చేకూర్చాలని ప్రార్థన..

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యట సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన



**జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్**

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సిం (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పూసుగూడెం వద్ద హెలిప్యాడ్, పంప్ హౌస్,డెలివరీ పాయింట్ మరియు ఇతర పరిసర ప్రాంతాలలో భద్రత ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పరిశీలించారు.అనంతరం బందోబస్తు నిమిత్తం అక్కడ విధులకు హాజరవుతున్న పోలీస్ అధికారులతో సమావేశమయ్యి వారికి కొన్ని సూచనలను యుుచేశారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎవరు కేటాయించిన ప్రదేశాలలో వారు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ ఐపిఎస్, పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పి చంద్రభాను మరియు సీఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులచే ఉజ్వల్ భారత్ ర్యాలీ నిర్వహించిన



**ప్రధానోపాధ్యాయులు దాసరి మధు**

మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా మున్సిపాలిటీ కృష్ణ కాలనీలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థిని విద్యార్థులు స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉజ్వల్ భారత్ కార్యక్రమాన్ని వివిధ ప్ల కార్డులచే, వివిధ నినాదాలతో మహబూబాబాద్ పట్టణ పురవీధుల గుండా భారీగా ర్యాలీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు దాసరి మధు మాట్లాడుతూ శ్రీ చైతన్య యాజమాన్యం ఎల్లప్పుడూ విద్యార్థిని విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిలో భాగంగా ఆగస్టు మాసంలోని స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా ఈ ఉజ్వల్ భారత్ కార్యక్రమం ద్వారా వారిలో దేశభక్తిని నింపేందుకు మరియు స్వాతంత్ర పోరాటంలో అసువులు బాసిన ఎందరో దేశమాత ముద్దుబిడ్డలు స్మరించుకునే కార్యక్రమంలో భాగంగా చిత్రలేఖన నైపుణ్యాన్ని, దేశభక్తి గేయాల పోటీలలో వారిని భాగస్వామ్యాన్ని చేసి విద్యార్థులను ఉత్తేజపరుస్తున్నామని తెలిపారు. ఉజ్వల భారత్ ర్యాలీకి విద్యార్థిని విద్యార్థులు స్వయంగా ప్లకార్డులు తయారు చేసుకొని వివిధ దేశభక్తి నినాదాలతో పట్టణంలోని ప్రజలను ఆకర్షించారు.



విద్యార్థులలో సామాజిక బాధ్యతను నింపే ప్రయత్నంలో భాగంగా చేపట్టి విద్యార్థి విద్యార్థులను ఉన్నతమైన పౌరులుగా తీర్చిదిద్దడానికి శ్రీ చైతన్య యాజమాన్యం ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, కోఆర్డినేటర్ కృష్ణారావు, డీన్.నరేష్, సి.ఇంచార్జ్ లక్ష్మీనారాయణ, ఏవో సుధాకర్, పీటి యాకన్న, సీసీఏ ఇంచార్జ్ శ్యాం ప్రసాద్, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు బి.అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో ఏఐటీయూసీ లో సభ్యత్వం తీసుకున్న ట్రాక్టర్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ కార్మికుల కుటుంబాలు




మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో చెందిన 50 మంది డ్రాక్టర్స్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ కార్మికుల కుటుంబాలు బుధవారం ఏఐటియుసి మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు బి.అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో ఏఐటియుసి లో చేరారు. ఈ సందర్భంగా అందరికీ కండువాలు కప్పి ఏఐటీయూసీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బి.అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ కార్మికుల కోసం ఏఐటీయూసీ అండగా ఉంటుందన్నారు 100 సంవత్సరాల చరిత్ర గల ఏఐటియుసి లో కార్మికులు చేరడం, ఈ ప్రాంతంలో కార్మికుల కోసం చారిత్రాత్మక పోరాటాలు ఏఐటియుసి నిర్వహించిందన్నారు. కార్మికులకు అండగా ఎప్పటికప్పుడు యాజమాన్యాలతో చర్చించి వేతనాలు పెంచిన చరిత్ర ఏఐటియుసిది. ఈ ప్రాంతంలో వేలాదిమంది ఏఐటీయూసీలోకి చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై చేరుతున్నారని, కార్మికుల కోసం అనునిత్యం పోరాడుతూ లేబర్ ఆఫీసులో వారికి కావలసిన బెన్ఫిట్స్ అందించడంలో ఏఐటీయూసీ ముందు వరసలో ఉన్నదని అన్నారు ఇటీవల కాలంలో ఆశాలు, సెకండ్ ఏఎన్ఎంలు అంగన్వాడీలు అన్ని వర్గాల కార్మికులు ఏఐటీయూసీ లో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్. పెరుగు కుమార్, మిర్యాల మల్లికార్జున్, నరసింహ, శివ కృష్ణ, సతీష్, గౌతమ్, రమేష్, ఉప్పలయ్య, లక్ష్మణ్, సుధాకర్, సుబ్బారావు సుమారు 50 కుటుంబాల మంది కార్మికులు చేరారు.

# ఎంఈఓ పూల్చంద్ ఆస్తుల పై ఏసీబీ దాడులు నిర్వహించాలి......!

**అక్రమ డిప్యూటేషన్ ఇస్తూ యధాచగా దందా కొనసాగిస్తున్న ఎంఈఓ**

**లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ (ఎల్ఎస్ఓ)- మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు శివ వర్మ నాయక్**



మానుకోట జిల్లా ప్రతినిధి (గౌతమ్ న్యూస్): గత కొంతకాలంగా 8 మండలాలకు ఎంఈఓ గా విధులు నిర్వహిస్తూ అక్రమాలకు పాల్పడుతున్న ఎంఈఓను తక్షణమే సర్వీస్ నుండి రిమూవ్ చేయాలి. ఇప్పటికీ ఇలాంటి అవినీతి అధికారులును సస్పెండ్ చేయకపోతే- పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం. లంబాడి బిడ్డ అనే సెంటిమెంట్ తో గిరిజన జిల్లాలో వసుళ్ళకు పాల్పడుతున్న ఎంఈఓ......! లంబాడి బిడ్డ అయిన అగ్రకుల బిడ్డ అయిన అవినీతి చేస్తే సహించేది లేదు - చట్టం ముందు అందరూ సమానమే, ఇది ఆరోపణ కాదు - ఆధారాలతో నిరూపిస్తాం ౧ జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలి. అన్ని మండలాల అవినీతి అధికారుల చిట్టా వుంది - త్వరలో ప్రజాక్షేత్రంలో బయట పెడతాం. మహబూబాబాద్ మండల ఎంఈఓ పుల్చంద్ ను తక్షణమే సస్పెండ్ చేసి అతని ఆస్తుల పై సమగ్ర విచారణ జరిపించాలి అని లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ (ఎల్హెచ్పిఎస్ అనుబంధం) ఎల్ఎస్ఓ జిల్లా అధ్యక్షులు గుగులోతు శివ వర్మ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంఈఓ పుల్చంద్ 8 మండలాలకు ఇంఛార్జి వహిస్తూ గిరిజన ప్రాంతంలో గిరిజనుడు అనే ముసుగులో అక్రమ దందాలకు పాల్పడుతున్నాడని తెలిపారు. డోర్నకల్ మండలంలోని తనకు అనుకూలంగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం , ఈ మండల విద్యాశాఖ అధికారి తనకు ఇష్టం వచ్చినట్టు అక్రమ డిప్యూటేషన్ ఇస్తూ గిరిజన విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు అని అవేదన వ్యక్తం చేశారు. డోర్నకల్ మండలంలోని టీచర్ల సర్దుబాటు విషయంలో తనకు అనుకూలమైన ఉపాధ్యాయ సంఘంకు, టీచర్లకు అక్రమంగా సర్దుబాటు చేయడం జరిగింది.

### ఇతని బాగోతం....!

ఎంపీపీఎస్ డోర్నకల్ పాఠశాలలో 46 మంది విద్యార్థులకు 4 గురు ఉపాధ్యాయులు ఉన్నారు. కానీ ఎమ్ఈఓ అదే పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులను అక్రమ డిప్యుటేషన్ వేసినారు. ఎంపీపీఎస్ రావిగూడెం పాఠశాలలో 51 మంది విద్యార్థులకు ఒక టీచర్ మాత్రమే వున్నారు, కానీ ఈ పాఠశాలలో ఏ ఒక్కరికి డిప్యూటేషన్ ఇవ్వలేదు. ఎంపిపి పకీర తండా పాఠశాలలో 35 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. కానీ ఎవరికీ డిప్యూటేషన్ ఇవ్వను అని అన్నారు. ఎంపీపీఎస్ హూన్య తండాలో పాఠశాలలో 22 మంది విద్యార్థులకు ఒక టీచర్, ఈ సింగిల్ టీచర్ వున్నాడు డిప్యూటేషన్ ఒకరిని కూడా వేయలేదు. ఎంపీపీఎస్ దుబ్బా తండా పాఠశాలలో 20 మంది విద్యార్థులకు ఒక సింగిల్ టీచర్ వున్నాడు. డిప్యూటేషన్ ఎవరిని వేయాలేదు. వర్క్ అడ్జస్ట్మెంట్ తీసుకున్న ఉపాధ్యాయులకు సీనియారిటి పాటించకుండా కేవలం సీనియర్ ఉపాధ్యాయులను డిప్యూటేషన్ చేయడం జరిగింది. ఇది నిబంధనలకు విరుద్ధం. ఎంపీపీఎస్ డోర్నకల్ పాఠశాలలో ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోవడం, ఎంఈఓ పుల్చంద్ తో పాటు, ఎం ఎన్ ఓ, ఎంపీపీస్ డోర్నకల్ పాఠశాలలో వినోదాలు చేసుకోవడం జరుగుతున్నది. డోర్నకల్ మండలంలో విద్యావ్యవస్థ రోజురోజుకీ అద్వాన పరిస్థితిలో దిగజారుతున్నది, ఇది కేవలం ఎంఈఓ పుల్చంద్ వచ్చినప్పటి నుండి ఇతని హయంలో 12 పాఠశాలలో మూసివేయడం జరిగింది. డోర్నకల్ మండలంలో ఎంఈఓ పర్యవేక్షణ లేకపోవడం వలన ప్రవేట్ పాఠశాలల ఆగడాలు కూడా మి మితమిరిపోతున్నాయని తెలిపారు. ప్రవేట్ పాఠశాలలకు వత్తాసు పలుకుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నాడు. ఎంఈఓ అండ దండలతోటి ఉపాధ్యాయులు కూడా సమయపాలన పాటించడం లేదని అవేదన వ్యక్తం చేశారు. మండల కోఆర్డినేషన్ మీటింగ్లో సైతం కేవలం ఒక్క పిఆర్టియు యూనియన్ తరపున నలుగురు పాల్గొంటున్నారు, కానీ కోఆర్డినేషన్ మీటింగ్లో ప్రతి యూనియన్ నుండి ప్రెసిడెంట్ అండ్ సెక్రటరీ పాల్గొనాలి. ఇలా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న, ఎంఈఓపై తక్షణమే చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, అతని ఆస్తులపై సిబిసిఐడి దాడులు నిర్వహించాలని, ఈ చర్యలు ఉద్యమం ఉధృతం కాకముందే చర్యలు తీసుకోకపోతే రోజుకో కొత్త కథనాలు ప్రజల ముందు వివరిస్తామని, దీని ద్వారా ప్రభుత్వానికే చెడ్డ పేరు వస్తుందని అది రాకుండా చూడాలని శివ వర్మ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఓ జిల్లా నాయకులు భూక్యా తరుణ నాయక్, పట్టణ నాయకులు ఆదిత్య నాయక్, బదావత్ సాయి రామ్, తేజావత్ యశ్వంత్, గుగులోతు సాగర్, సిద్ధార్థ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు భర్తీ చేసేంతవరకు పోరాటం చేస్తాము

**నిరుద్యోగులందర్నీ ఏకం చేసి ఉద్యోగుల సాధనకై పోరాట ఉధృతం చేస్తాం**



**డి.ఎం.పి.హెచ్.ఎ(ఎమ్) జిల్లా కమిటీ**

మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): తెలంగాణ నిరుద్యోగుల డి.ఎం.పి.హెచ్.ఏ (ఎం) మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లే రాములు, మహబూబాబాద్ జిల్లా నిరుద్యోగుల డి ఎం పి హెచ్ ఎ (ఎమ్)జిల్లా అధ్యక్షులుగా ధర్మారపు భరత్ ను మరియు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ధరావత్ శ్రీనివాస్ నాయకులు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రాలను అందజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ డి.ఎం.పి.హెచ్ ఎ(ఎమ్) ట్రెనింగ్ పూర్తి చేసి పారామెడికల్ బోర్డు నందు దాదాపు 20 వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్న నిరుద్యోగులు ఉన్నారని, ఈ హెల్త్ అసిస్టెంట్ (ఎమ్)ఉద్యోగాలు గత 2002 నుండి ఇప్పటివరకు 2024 సంవత్సరం వరకు ఏ ప్రభుత్వం కూడా ఈ ఉద్యోగాలను భర్తీ చేయలేదు ఇట్టి సమస్యపై మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా నియమించబడిన ధర్మారపు భరత్ ఆ జిల్లాలోని డిఎంపిహెచ్ఏ(ఎమ్) నిరుద్యోగులను ఏకం చేసి ఉద్యోగాల భర్తీ విషయంలో పోరాటం చేయాలని కోరుకుంటూ ఈ బాధ్యతలను ఇవ్వడం జరిగింది. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మరియు నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## ఘనంగా వి.ఎస్.ఆర్ జన్మదినం బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఏర్పాటు చేసిన అభిమానులు



మానుకోట జిల్లా ప్రతినిధి (గౌతమ్ న్యూస్): టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలను వి.ఎస్.ఆర్ యువసేన ఆధ్వర్యంలో మహబూబాబాద్ లోని ఎస్సార్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించి మెగా బ్లడ్ డోనేషన్ కార్యక్రమం నిర్వహించారు. వెన్నం శ్రీకాంత్ రెడ్డి అభిమానులు మాట్లాడుతూ జనం మెచ్చిన జననేత మా అధినేత ఎంతో మందికి సహాయ సహకారాలు అందిస్తూ నేనున్నాను అంటూ భరోసా కల్పించే నాయకుడు ఆపదలో అండగా, ఆదరణలో అన్నగా ప్రజాస్వామ్యంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని కలిగి వున్న మహబూబాబాద్ జిల్లా సుపరిచితుడు మా అభిమాన నాయకులు, పెద్దలు, మహబూబాబాద్ జిల్లా ముద్దుబిడ్డ, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేన్నం శ్రీకాంత్ రెడ్డి కి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు.



## అనేక మందికి వైరల్ ఫీవర్



సిద్దిపేట, (గౌతమ్ న్యూస్): సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా అనేక మంది వైర ల్ ఫీవర్ బారిన పడ్డారు. జిల్లాలో 8654 మంది సీజనల్ వ్యాధులతో బాధపడుతున్నారు. 5140 మందికి డెంగీ పరీక్షలు చేయ గా 25 కేసులు నమోదయ్యాయి. ఇటీవల గజ్వేల్ ఆర్అండ్ఆర్కాలనీలో బాలుడు డెంగీతో మృతి చెందాడు. 6495 మందికి మలేరియా పరీక్షలు చేయగా ఒక కేసు పాజిటీవ్గా వచ్చింది. 2,186 మందికి టైఫాయిడ్ పరీక్షలు చేయగా 27మందికి ఉన్న ట్లు తేలింది. జిల్లా వ్యాప్తంగా రోజూ4050 వరకు ఓపీ నమోదు కాగా ప్రస్తుతం 5450కి పెరిగింది. డయేరియాకు సంబంధించి 1650 కేసులు నమోదైనట్లు అధికారులు తెలుపుతున్నప్పటికీ ప్రైవేట్ దవాఖానల్లో అనేక మంది రోగులు వైద్యం సేవలు పొం దుతున్నారు. జిల్లాలోని పుల్లూరు పీహెచ్సీ,చింతమడక పీహెచ్సీలో ఫార్మాసిస్టులుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న వారు విధులకు రావడం లేదు. పుల్లూరు పీహెచ్సీ ఆవరణంలో పిచ్చిమొక్కలు దర్శనమిస్తున్నాయి. ఇక్కడ సీనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న ఉద్యోగి విధులకు హాజరుకాలేదు. చింతమడక పీహెచ్సీలో ల్యాబ్ టెక్నీషియనే ఫార్మాసిస్టుగా విధులు నిర్వహిస్తున్నారు. సిద్దిపేట పట్టణంలోని నాసర్పుర పీహెచ్సీలో మందులు లేవని బయట తెచ్చుకోవాలని వైద్య సిబ్బంది రోగులకు సూచిస్తుండ దంతో అవస్థలు పడుతున్నారు.

### మందులు బయట తెచ్చుకోమన్నారు..

నాకు ఆరోగ్యం బాగాలేక నాసర్పురలోని ప్రభుత్వ దవాఖానకు వచ్చా. డాక్టర్ నాలు గు రకాల మందులు రాస్తే మూడు రకాలు మాత్రమే దవాఖానలోఉన్నాయి. ఒకటి బ యట తెచ్చుకోమని చెప్పారు.

## త్వరలో ఆర్ సి ఎమ్ చర్చి-హేమచంద్రపురం మైన్ రోడ్డు మరమత్తులు ప్రారంభం

**సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.**




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : గుంటలు మాయంగా మారిన ఆర్ సి ఎమ్ చర్చి నుంచి హేమచంద్రపురం వరకు ఉన్న సింగరేణి బైపాస్ రోడ్డు మరమ్మత్తు పనులు త్వరలో ప్రారంభం అవుతాయని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. రద్దుపై నిరసన తెలుపుతున్న స్థానికులను కలుసుకొని మాట్లాడారు. సంబంధిత సింగరేణి సివిల్ విభాగం జి ఎంతో ఫోన్లో మాట్లాడారు. రోడ్డు సమస్యను ముందే గుర్తించి రెండువారాల క్రితమే శాసన సభ్యులు కూనంనేని సంబశివరావు హైద్రాబాదులో సి ఎమ్ డి ని స్వయంగా కలిసి రోడ్డు సమస్యను వివరించడం తోపాటు లేక అందించారని తెలిపారు. కొద్ది రోజుల్లోనే పనులు ప్రారంభమై సమస్యకు పరిస్కారం లభిస్తుందని తెలిపారు. హామీతో స్థానికులు ఆందోళనను విరమించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు, స్థానికులు కె రత్నకుమారి, కేషన్, కన్న, ధర్మ, రమేష్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు మాజీ పంచాయతీ కార్యదర్శి గొల్లపల్లి మోసెస్ కుమార్ నీ ఘనంగా సన్మానం



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): పాల్వంచ : మొండితో గ్రామపంచాయతీకి చెందిన ఉత్తమ సేవలకు మాజీ పంచాయతీ కార్యదర్శి మోసెస్ కుమార్ నీ ఘనంగా సన్మానించిన గ్రామపంచాయతీ ప్రజలు ముఖ్యంగా పల్లె ప్రకృతి వనాలు ప్రతి ఇంటికి మరుగుదొడ్లు పోడు భూములకు పట్టాలు స్వచ్ఛ గ్రామాలుగా చేసినందుకు గ్రామపంచాయతీలోని నాలుగు గ్రామాలలోని ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను బదిలీపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం లోని పాల్వంచ లోని మందరి కలపాడు గ్రామపంచాయతీకి రావడం జరిగింది.

## రాష్ట్రంలో పౌర సేవలన్నీ ఒకే యాప్లో అందించాలి



అమరావతి: రాష్ట్రంలో పౌరసేవలన్నీ ఒకే యాప్లో అందించేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఐటీ శాఖను ఆదేశించారు. పౌరులకు అవసరమైన వివిధ రకాల సేవలు ఒక యాప్ ద్వారా అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే టాటా సంస్థ ప్రత్యేక యాప్ రూపొందించి కొంత వరకూ మెరుగైన రీతిలో సేవలందిస్తోందని చెప్పారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ, ఆర్టీజీఎస్లపై సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రాన్ని స్టార్టప్ హబ్గా తీర్చిదిద్దేందుకు వీలుగా సమగ్ర నివేదిక రూపొందించాలని సూచనలు చేశారు. ప్రస్తుతం ఐటీ కంపెనీలు ద్వితీయశ్రేణి నగరాలకు విస్తరించేందుకు ఆసక్తి కనబరుస్తున్న దృష్ట్యా వాటిని రాష్ట్రానికి తెచ్చేలా ప్రయత్నాలు చేయాలన్నారు. విశాఖపట్నం ఐఐఎం, తిరుపతి ఐఐటి సహకారంతో దేశవ్యాప్తంగా ఉత్తమ విధానాలను అనుసరిస్తున్న స్టార్టప్లను గుర్తించి వాటిని రాష్ట్రానికి తీసుకువచ్చేలా ప్రయత్నించాలన్నారు. మరోవైపు ఇప్పటికే ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం.. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసే ఆలోచనలో ఉందని, రిలయన్స్ సంస్థ కూడా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తోందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. రాష్ట్రంలో సైబర్ సెక్యూరిటీకి సంబంధించి ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న అన్ని సీసీ కెమెరాలు పూర్తి స్థాయిలో పనిచేసేలా చూడాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఐటీ అభివృద్ధికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్టు మంత్రి నారా లోకేష్ సీఎంకు వివరించారు.

తెలుగు దిన పత్రిక

# మెట్రో స్టేషన్లో పార్కింగ్ వసూళ్లకు నిర్ణయం..!



**హైదరాబాద్, :** హైదరాబాద్ మెట్రో సంచలన నిర్ణయం తీసుకుంది. ఇక నుండి మెట్రో స్టేషన్లో పార్కింగ్ కోసం ఫైసల్ వసూల్ చేయాలనీ నిర్ణయించుకుంది. ఈ మెట్రో పార్కింగ్ తాజాగా ఎల్ అండ్ టి ఓ అధికారిక ప్రకటన విడుదల చేసింది. అయితే ఈ పార్కింగ్ ఫీజు అన్ని మెట్రో స్టేషన్ లలో ఉండదు. కేవలం నాగోల్. మియాపూర్ స్టేషన్ లలో మాత్రమే పార్కింగ్ వసూళ్లకు నిర్ణయం తీసుకుంది. ఈరోజు నాగోల్ స్టేషన్ లో ప్రయోగత్మాకంగా ఈ పార్కింగ్ ఫీజ్ అమలును చేపట్టారు. అయితే ఈనెల 25 నుంచి నాగోల్ మెట్రో వద్ద.. సెప్టెంబర్ 1 నుంచి మియాపూర్ స్టేషన్ వద్ద పార్కింగ్ ఫీజులు వసూల్ చేయాలనీ నిర్ణయం తీసుకున్నారు. అయితే ఎల్ అండ్ టి తీసుకున్న ఈ నిర్ణయం పట్ల మెట్రో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాగోల్, మియాపూర్ అనేవి మెట్రోలో చివరి స్టేషన్ లుల కాబట్టి అక్కడి నుండి సిటీ లోపలికి వచ్చేవారు ఎక్కువ మంది అక్కడ పార్కింగ్ ను ఉపయోగిస్తారు. అందుకే ఆ రెండు స్టేషన్ లలో ఈ పార్కింగ్ ఫీజు అనేది ప్రారంభించనున్నారు అధికారులు.

# అప్పుడు సూపర్ సిక్స్.. ఇప్పుడు సూపర్ చీట్..!



**అమరావతి,:** టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విచిత్ర పరిస్తితి చూస్తున్నాం అని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మొదట సూపర్ సిక్స్ ని అధికారంలోకి వస్తె అమలు చేస్తామని చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చాక సూపర్ చీట్ చేసి ప్రజలను మోసం చేస్తున్నారు. తెలంగాణలో తన పార్టీ అధికారంలోకి రావాలని ఏపీని ఆ రాష్ట్రానికి ఇవ్వాలని చూస్తున్నారు. అన్నా క్యాంటీన్ ల ఏర్పాటుకి మేము వ్యతిరేఖం కాదు. కానీ అన్నా క్యాంటీన్ లో ఎంత అవినీతి జరిగిందో అందరికీ తెలుసు. అన్నా క్యాంటీన్ లకు పచ్చ రంగు వేశారు. దీనికి చంద్రబాబు సమాధానం చెప్పాలి. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ పెట్టడం లేదని సీఎం చంద్రబాబు చెప్పారు. అయితే చంద్రబాబు నైతిక విలువలకు కట్టుబడి పోటీ పెట్టలేదని టీడీపీ నేతలు డబ్బా కొడుతున్నారు. కానీ చంద్రబాబు రాజకీయ జీవితం అంతా అనైతికం. చంద్రబాబు కి నైతికత వుంటే ఎమ్మెల్సీ నోటిఫికేషన్ వచ్చినప్పుడే పోటీ పెట్టడం లేదని చెప్పవచ్చు కదా. చంద్రబాబు లాంటి వాళ్ళు నైతికత గురించి మాట్లాడటం సరికాదు అని అంబటి రాంబాబు తెలిపారు

## ఇంటింటా జాతీయ జెండా కార్యక్రమం విస్తరించడం సంతోషం




**అమరావతి,:** నేడు ఆగస్టు 15 స్వాత్రంత్య దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికీ 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. కేంద్ర ప్రభుత్వం హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి పిలుపు ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొని.. దీని గురించి పోస్టు పెట్టారు. సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన సీఎం చంద్రబాబు.. మహోజ్వల చరిత గల మన దేశ సమగ్రతను కాపాడడం మనందరి కర్తవ్యమని పేర్కొన్నారు. అందులో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపును అనుసరించి వరుసగా మూడో ఏడాది 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామని చెప్పారు. ఇంటింటా జాతీయ జెండా అనే ఈ కార్యక్రమం మరింత విస్తరించడం సంతోషంగా ఉందనరి ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు చెప్పారు. మరీ ముఖ్యంగా... మన తెలుగువాడైన పింగళి వెంకయ్య రూపొందించిన త్రివర్ణ పతాకం జాతీయ జెండా రూపంలో ప్రతి ఇంటిపై ఎగరడం మనకు మరింత ప్రత్యేకమని చెప్పారు. పంద్రాగస్టున ప్రతి ఇంటిపై, ప్రతి కార్యాలయంపై మన మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేయాలని.. స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనాలని సీఎం చంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు.. జాతీయ జెండాను సోషల్ మీడియా పేజీలలో ప్రొఫైల్ పిక్ గా పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఇవన్నీ మనలో జాతీయ భావాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.

# కాంగ్రెస్ అధికారం చేపట్టిన.. 8 నెలల్లోనే రూ.50 వేల కోట్ల అప్పు



హైదరాబాద్: అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం రూ.50,000 కోట్లకు పైగా అప్పులు చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ చరిత్రలో ఇంత తక్కువ వ్యవధిలో అప్పులు చేయలేదని, ఇదే తీరు కొనసాగితే కాంగ్రెస్ ప్రభుత్వ పదవీకాలం ముగిసే నాటికి తెలంగాణ రాష్ట్రం మీద రూ.4-5 లక్షల కోట్ల అప్పుల భారం పడుతుందని కేటీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్ హయాంలో పెరిగిపోతున్న అప్పులపై వచ్చిన వార్తలపై కేటీఆర్ స్పందించారు. కొత్త ప్రాజెక్టులేవీ ప్రారంభించకుండానే అప్పులు చేశారని, కాంగ్రెస్ వాగ్దానం చేసిన మార్పు ఇదేనా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని తెలంగాణ ప్రజలు ఇప్పుడు గుర్తించారని, తగిన సమయంలో దానికి జవాబుదారీగా ఉంటారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. 2023 నాటికి రాష్ట్రం రూ. 5,900 కోట్ల మిగులు బడ్జెట్‌లో ఉందని పేర్కొంటూ, ప్రస్తుత పరిస్థితిని బిఆర్ఎస్ ప్రభుత్వ రికార్డుతో పోల్చారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తప్పుడు వాదనలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తూనే కాంగ్రెస్ ఈ మిగులును భారీ అప్పుగా మార్చిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు కాంగ్రెస్ తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసిందని, ఇప్పుడు రుణాలు తీసుకోవడంలో అన్ని రికార్డులను బద్దలు కొట్టిందని కేటీఆర్ అన్నారు.

## ఆగస్టు 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన షెడ్యూల్..



హైదరాబాద్: ఆగస్టు 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన షెడ్యూల్ విడుదల చేసింది రాష్ట్ర ప్రభుత్వం. ఉదయం 8:30 గంటలకు గాంధీ భవన్‌లో సీఎం రేవంత్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేస్తారు. 9.20 గంటలకి పరేడ్ గ్రౌండ్ చేరుకొని సైనికుల స్మారకానికి నివాళులు అర్పిస్తారు. ఉదయం 10 గంటలకు గోల్కొండ కోటకు చేరుకొని పోలీసు గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం కోటపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తారు. తెలంగాణ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. స్వాతంత్ర్య వేడుక సంబురాల్లో పాల్గొని.. అనంతరం పలువురికి సేవా, పురస్కార పథకాలు అందజేస్తారు. గోల్కొండ కోట జెండా వందనం కార్యక్రమం అనంతరం.. ఉదయం 11.45 గంటలకు బేగం పేట విమానాశ్రయం నుండి భద్రాద్రి కొత్త గూడెం జిల్లాకు బయలుదేరుతారు. బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో బయలుదేరి మధ్యాహ్నం 12:50 గంటలకు భద్రాద్రి కొత్త గూడెం జిల్లాకు చేరుకుంటారు. పుసుగూడెం వద్ద సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పైలాన్ ఆవిష్కరణ,అనంతరం పంప్ హౌజ్ స్విచ్ ఆన్ చేసి..అక్కడే మీడియాతో మాట్లాడతారు. అనంతరం ఖమ్మం జిల్లా వైరా చేసుకొని మూడో విడత 2లక్షల వరకు ఉన్న రైతు రుణమాఫీ ప్రారంభించి అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

# ఫ్యూచర్ సిటీ సాకారానికి..



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన విజయవంతమైంది. 19 కంపెనీలతో సంప్రదింపులు జరిపి రూ.31,532 కోట్ల పెట్టుబడులు, దాదాపు 30,750 కొత్త ఉద్యోగాలు సృష్టించేందుకు ఒప్పందాలు విజయవంతంగా ముగిశాయి. త్వరలో హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ సరసన ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకోబోతోందని, ఈ సిటీలో ప్రవాసుల పెట్టుబడుల ఆవశ్యకత ఎంతో ఉందని సీఎం తెలిపారు. అమెరికా వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణను ఫ్యూచర్ స్టేట్‌గా ప్రకటించటం, హైదరాబాద్ 4.0 సిటీగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న వివిధ ప్రాజెక్టులకు అమెరికాలో భారీ స్పందన లభించింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వివిధ రంగాల్లో ప్రపంచంలోనే పేరొందిన భారీ కంపెనీలు ముందుకు వచ్చాయి. ఈ పర్యటనలో రూ.31,532 కోట్ల పెట్టుబడులను సాధించి తెలంగాణ పెట్టుబడుల గమ్యస్థానంగా అమెరికాలోని పారిశ్రామికవేత్తల దృష్టిని ఆకర్షించింది. ఈ పర్యటనలో దాదాపు 19 కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు అవగాహన ఒప్పందాలు చేసుకున్నాయి. ప్రధానంగా అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రిక్ వాహనాలు, డేటా సెంటర్లు, ఐటీ ఎలక్ట్రానిక్ రంగాల్లో ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకునేందుకు కంపెనీలు అమితమైన ఆసక్తిని ప్రదర్శించాయి.

### తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా..

ఈ పర్యటనలో ప్రపంచంలో పేరొందిన కంపెనీలు రాష్ట్రంలో విస్తరణకు, కొత్త కేంద్రాలు నెలకొల్పేందుకు తమ సంసిద్ధతను వ్యక్తం చేశాయి. వీటితో పాటు హైదరాబాద్‌లో తమ డేటా సెంటర్ విస్తరణకు అమెజాన్ తీసుకున్న నిర్ణయం ఈ పర్యటనలో చెప్పుకోదగ్గ మైలురాయిగా నిలిచింది. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ నుంచి ఫ్యూచర్ సిటీ నిర్మించేందుకు తమ ప్రభుత్వం ఎంచుకున్న ప్రణాళికలకు అమెరికాలోని పారిశ్రామికవేత్తల నుంచి భారీ మద్దతు లభించడం తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడేలా ప్రఖ్యాత కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులకు తరలి రావటం శుభసూచకం. రాష్ట్రానికి ఫార్మా గ్లాస్ ట్యూబ్‌ల తయారీ కేంద్రం రానుంది. దీంతో రాష్ట్రంలో ఇప్పటికే వేగంగా విస్తరిస్తున్న ఫార్మాస్యూటికల్ రంగంలో ఉత్పాదకత సామర్థ్యం మరింత మెరుగుపడుతుంది. ప్రముఖ ఐటీ కంపెనీ కాగ్నిజెంట్ హైదరాబాద్లో భారీ విస్తరణకు ముందుకొచ్చింది. సుమారు 15 వేల మందికి ఉద్యోగాలు కల్పించేలా దాదాపు 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హైదరాబాద్‌లో కొత్త సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. గతేడాది ముఖ్యమంత్రి బృందం దావోస్ పర్యటన సందర్భంగానే ఈ ఒప్పందంపై ప్రాథమిక చర్చలు జరిగాయి.. కాగ్నిజెంట్ కొత్త సెంటర్‌లో వేలాది మంది యువతకు ఉద్యోగాలతో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం ఉంటుంది. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని ద్వితీయ శ్రేణి నగరాలలో కూడా ఐటీ సేవల విస్తరించటానికి ఈ ఒప్పందం దోహదం చేస్తుంది.

### అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత..

ఇంజెక్షన్ల తయారీ సంస్థకు ఒప్పందం కోసం ప్రముఖ ఫార్మా కంపెనీ హైదరాబాద్ జీనోమ్ వ్యాలీలో సుమారు వెయ్యి మందికి ఉద్యోగాలు కల్పించేలా రూ. 400 కోట్లతో ఇంజెక్టబుల్స్ తయారీ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు వివింట్ ఫార్మా ప్రకటించింది. ఇప్పటికే జీనోమ్ వ్యాలీలో ఆర్‌అండ్ డీ కేంద్రం నిర్వహిస్తున్న వివింట్ ఫార్మా అక్కడే ఐదున్నర ఎకరాల్లో ఇంజక్షన్ల ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఇది దోహదం కాగలదు. అలాగే నగరంలో ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటుకు అమ్జెన్ సంస్థ ముందుకొచ్చింది. హైటెక్ సిటీలో ఆరు అంతస్తుల్లో అంతర్జాతీయ బయోటెక్నాలజీ కంపెనీ అమ్జెన్ ఏర్పాటు చేయనున్న ఈ కొత్త సెంటర్‌లో సుమారు 3వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. మరోవైపు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ ఏర్పాటు ప్రణాళికలపై ప్రఖ్యాత అడోబ్ సిస్టమ్స్ శంతను నారాయణ్ ఆసక్తి కనబరిచారు. అమెరికాలో ప్రస్తుత పరిస్థితులు ఆర్థిక మాంద్యం అన్న సంకేతాలు ఇస్తున్నా.. అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత ఆర్థిక వ్యవస్థ గాడిన పడే సూచనలు కనిపిస్తున్నాయి.

### టైర్-2 ప్రాంతాలకు విస్తరణ..

అమెరికాకు చెందిన ప్రముఖ వాల్ష్ కర్రా హోల్డింగ్స్ సంస్థ తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలోని వీ-హబ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. వీ-హబ్‌లో 5 మిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టడానికి ఆ సంస్థ అంగీకారం తెలిపింది. రాబోయే ఐదేండ్లలో 100 మిలియన్ డాలర్ల (రూ.839 కోట్ల) పెట్టుబడులను తెలంగాణ కేంద్రంగా పురుడుపోసుకుంటోన్న స్టార్టప్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టడం తెలంగాణ మహిళా పారిశ్రామికవేత్తలకు పెద్ద ప్రోత్సాహకం. పెట్టుబడులంటే హైదరాబాద్ ఒక్కటే కాదని ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్, మహబూబ్ నగర్, నల్గొండ లాంటి టైర్- 2 ప్రాంతాలను కూడా వారు ఎంచుకోవడం వల్ల ఆ ప్రాంత అభివృద్ధితో పాటు అక్కడ స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని సమ్మిళిత ఆర్థిక వృద్ధిని వేగంగా సాధించే నిధుల సమీకరణతో పాటు ఎక్కువ మందికి ఉపాధి కల్పన, నైపుణ్యాల వృద్ధికి అందులో సమానమైన ప్రాధాన్యత కల్పించడం అనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మందుకు సాగుతోంది.

# ఇక్కడి ప్రజలు అలా కారు..



బంగ్లా, శ్రీలంకలో మాదిరి భారత్‌లో కూడా ఏదో ఒక రోజు భారత ప్రజలు ప్రధాని మోడీ గృహంలోకి జొరబడతారని మధ్యప్రదేశ్ కాంగ్రెస్ నేత, మాజీ ఎం.పి సజ్జన్ సింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం తప్పు. ఆ దేశాల్లో మాదిరి కాకుండా మన ప్రధాని ఓ సమర్ధ నాయకుడు, మంచి రాజకీయ చతురుడు, పాలనా సామర్థ్యం కలవారు. ఒక దేశ ప్రధానిని కలవాలి అంటే ఎన్నో నిబంధనలు ఉంటాయి. దుర్భేద్యమైన ప్రధాని నివాసాన్ని చుట్టు ముట్టాలి అన్నా, లోపలికి ప్రవేశించాలి అన్నా మాటలు కాదు. బంగ్లాలో మాదిరి ఇక్కడ ఉండదు. మరి సజ్జన్ సింగ్ ఎలా ఆ మాటలు అన్నారో అర్థం కావడం లేదు. భారత ప్రధాని ఉక్కు మనిషి, బలమైన నాయకుడు. ఇక్కడ పార్టీలు ముఖ్యం కాదు. దేశాన్ని సమర్ధవంతంగా ముందుకు తీసుకుపోయే వ్యక్తులు అవసరం. అటువంటి లక్షణాలు ఉన్న వ్యక్తి మోడీ. బంగ్లాదేశ్, శ్రీలంకలో నిరసన కారులు ప్రధాని నివాసంలోకి జొరబడి అలజడి సృష్టించడం చూస్తే అక్కడ వారి భద్రత ఎంత లోపభూయిష్టంగా ఉందో అర్ధం అవుతోంది. ఏ దేశ ప్రధానికైనా గట్టి బందోబస్తు ఉంటుంది. రక్షణగా ఉన్న వాళ్లు చూస్తూ ఎలా ఊరుకుంటారు? అంటే అంత బలహీన వ్యక్తులు అక్కడ రక్షణగా ఉన్నారా? అనే సందేహం వస్తుంది. లేక రక్షణగా ఉన్నవాళ్లకి ముందస్తు సమాచారం చేరవేసి మేము వస్తున్నాం మీరు నిమిత్త మాత్రులుగా ఉండండి అని ఉప్పు అందించారా? ఇది అందరిని వేధిస్తున్న ప్రశ్న.

### మోడీ బలహీన నేత కాదు!

ప్రపంచ దేశాలు సైతం భారత ప్రధానిని ప్రశంసిస్తూ ఉంటే, మోడీవి తప్పుడు విధానాలు అని మాట్లాడటం సబబు కాదు. ప్రజా ప్రయోజనకరమైన విధానాలు, సంక్షేమ చర్యలు, దేశాల మధ్య మంచి సంబంధాలు నెరిపితేనే ఏ దేశమైనా దృఢంగా ఉంటుంది. అటువంటి దృఢత్వం మోదీకి ఉంది. పొరుగు దేశాలలో రాజకీయ అల్లర్లు, అస్థిరత్వం ఉంటే, భారత్‌లో ప్రజాస్వామ్యం వికసిస్తోంది. తీవ్ర కరువుకు కానీ, రాజకీయ అస్తిరతకు కానీ భారత్‌లో చోటు లేదు, చేసుకోదు కూడా. దేశంలోని సమస్యలు ఎదుర్కొనే శక్తి భారత్‌కు ఉంది. బలమైన నాయకులు ఉన్నారు. ఎవరో అన్న దానిని పట్టించుకోకూడదు. నాయకునికి దేశ భవిష్యత్, ప్రజా సంక్షేమం, రక్షణ, అభివృద్ధి ముఖ్యం. ఆ దిశలోనే మన భారత ప్రధాని, తదితర మంత్రులు ఉన్నారు.

### మన ప్రజలు ఓటుతోనే బుద్ధి చెబుతారు

బలహీన నాయకులు, సమస్యలు పరిష్కరించలేని వ్యక్తులు ఉంటే మన ప్రజలు ఓటుతో బుద్ధి చెబుతారు. అయినా అటువంటి వారి పాలనలో ఎక్కువ రోజులు ప్రజలు మన లేరు. చట్ట సభలలో వివిధ పార్టీ నాయకులు లోపాలు ఎలుగెత్తి చూపుతారు. ముప్పేట దాడి ఎదుర్కొలేక నాయకుడు రాజీనామా చేస్తాడు. అతని స్థానంలో మరో నాయకుడు వస్తాడు. భారత్‌లో జరిగేది ఇదే. అంతేకానీ ప్రధాని నివాసంలోకి జొరబడే ప్రజలు ఇక్కడ లేరు. ఎందుకంటే మన రక్షణ వ్యవస్థ అంత బలమైనది. భారత్‌లోనూ, వివిధ రాష్ట్రాలలోనూ పటిష్టమైన నేతలు ఇప్పుడు అధికారంలో ఉన్నారు. నియంతలు, ప్రజాధనాన్ని దోచుకునే వాళ్లను ప్రజలు తిరస్కరిస్తారు. చిత్తుగా ఓడిస్తారు కూడా.

# అదానీ గ్రూపుతో సెబీ చీఫ్ కుమ్మక్కయ్యారా




### అక్రమ నిధుల మళ్లింపు కుంభకోణంతో..

18 నెలల క్రితం అదానీ గ్రూపు ఏకపక్ష సామ్రాజ్యాన్ని పునాదులతో కుదిపేసిన హిండెన్‌బర్గ్ కంపెనీ మరోసారి 'సమ్ థింగ్ బిగ్ న్యూస్ ఇండియా' అంటూ 'ఎక్స్' లో పేర్కొన్న గంటల వ్యవధిలోనే బాంబును పేల్చింది. అదానీ గ్రూప్ అక్రమంగా నిధులు మళ్లింపునకు ఉపయోగించిన విదేశీ ఫండ్లలో సెబీ చైర్ పర్సన్ 'మాధవి పురి బుచ్' తో పాటు ఆమె భర్త 'దవల్ బుచ్'కు రహస్య వాటాలు ఉన్నాయని అందుకే అదానీ వ్యాపార లొసుగులు, చట్ట వ్యతిరేక లావాదేవీలు వెలుగు చూడటం లేదని హిండెన్ బర్గ్ శనివారం తన వెబ్‌సైట్‌లో పోస్ట్ తీవ్రంగా ఆరోపించింది. విజిల్ బ్లోయర్' అందించిన పత్రాల ఆధారంగా సెబీ చీఫ్‌పై ఈ ఆరోపణలు గుప్పించింది. బుచ్ దంపతులు 'ఐపీఈ ప్లస్ ఫండ్ - 1'లో ఖాతాలను 2015 జూన్ 5న సింగపూర్‌లో తెరిచారని, ఈ 'ఆఫ్ షోర్ మారిషస్ ఫండ్'ను గౌతమ్ అదానీ సోదరుడు వినోద్ అదానీ 'ఇండియా ..ఇన్ఫోలైన్(ఐఐఎఫ్ఎల్)' ద్వారా అక్రమంగా తెరిచారని విజిల్ బ్లోయర్ పత్రాలను అనుసరించి తెలుస్తున్నదని హిండెన్ బర్గ్ పేర్కొంది. అయితే, మాధవి పురి బుచ్ సెబీలో చేరక ముందు జరిగిన విషయమిది. ఆమె 2017లో సెబీలో పర్మినెంట్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 2022 మార్చిలో సెబీ చైర్ పర్సన్‌గా బాధ్యతలు చేపట్టారు.

ఐఐఎఫ్ఎల్ ప్రిన్సిపల్ సంతకం చేసిన డెక్లరేషన్ ఆఫ్ ఫండ్స్ ప్రకారం.. విదేశీ ఫండ్లలో వీరి పెట్టుబడి జీతం ద్వారా సమకూరిందని పేర్కొనగా.. దంపతుల మొత్తం ఆస్తి కోటి డాలర్లు ( సుమారు 84 కోట్లు)గా ఉండవచ్చని అంచనా వేసింది. సెబీ చైర్ పర్సన్‌గా తన నియంత్రణ పరిధిలోకి వచ్చే వేలాది మ్యూచువల్ ఫండ్లు ఉండగా... తాను, తన భర్త మాత్రం అతి తక్కువ ఆస్తులతో కూడిన హై రిస్క్ ప్రాంతాల్లో ఏర్పాటైనా, అదానీ అక్రమ నిధుల మళ్లింపు కుంభకోణంతో సంబంధాలు ఉన్న మల్టీ లేయర్డ్ విదేశీ ఫండ్లలో పెట్టుబడి.. పెట్టారని కొన్ని పత్రాలు తెలుపుతున్నాయంది. ఈ షెల్ కంపెనీల ద్వారానే వినోద్ అదానీ నిధులను మళ్లించి అదానీ గ్రూప్ కంపెనీల షేర్ల ధరలను కృత్రిమంగా పెంచేందుకు ఉపయోగించినట్లు హిండెన్ బర్గ్ గతంలోనే ఆరోపించింది. కాగా, హిండెన్‌బర్గ్ తాజాగా చేసిన ఆరోపణలపై సెబీ డైరెక్టర్ మాధవీ పురి బుచ్ ఆలస్యంగా స్పందించింది. తమకు అదానీ గ్రూప్ అక్రమాలతో సంబంధం లేదని తెలిపింది. అదానీ కూడా ఇదే విషయాన్ని బలపరిచాడు.

### చీఫ్‌పై విచారణ చేయరా

అదానీ అక్రమాలపై తమ నివేదిక విడుదల చేసి 18 నెలలు అవుతున్నప్పటికీ, అదానీ కంపెనీలకు ఇతర షెల్ కంపెనీలకు ఉన్న అక్రమ లావాదేవీలను అదానీ బహిర్గతం చేయలేదని.. మారిషస్, ఇతర విదేశీ షెల్ కంపెనీలపై చర్యలు చేపట్టేందుకు సెబీ ఎందుకు విచారణను జాప్యం చేస్తోంది? సెబీ ఈ విషయంలో ఏమాత్రం ఆసక్తి చూపకపోవడం విస్మయం కలిగించిందని హిండెన్ బర్గ్ తన బ్లాగ్‌లో అభిప్రాయపడింది. అదానీ 'ఆఫ్ షోర్ ఫండ్లకు' ఎవరు నిధులు సమకూర్చారనే విషయాన్ని సెబీ తన దర్యాప్తు పత్రాల్లో ఖాళీగా ఉంచిందన్న సుప్రీంకోర్టు ఆర్డర్ కాపీని ఈ సందర్భంగా ప్రస్తావించింది. ఒకవేళ ఈ విదేశీ ఫండ్ హోల్డర్లను గుర్తించాలనుకుంటే సెబీ చైర్ పర్సన్ మీదనే విచారణ చేయాలి. కానీ తమ చీఫ్ గుట్టు విప్పే దర్యాప్తు జరిపేందుకు సెబీ ఇష్టపడకపోవడం తమకు ఆశ్చర్యం కలిగించలేదని హిండెన్ బర్గ్ పేర్కొంది. అదానీ గ్రూప్ చాలాకాలంగా అకౌంటింగ్ మోసాలకు పాల్పడుతూ ఉండడంతో పాటు అనుచిత పద్ధతుల్లో గ్రూపు కంపెనీల షేర్ల ధరలను కృత్రిమంగా పెంచుకుంటూ వస్తోందని 2023 జనవరి 24న విడుదల చేసిన నివేదికలో హిండెన్ బర్గ్ ఆరోపించిన విషయం తెలిసిందే. దాంతో అదానీ షేర్లలో అమ్మకాలు పోటెత్తడంతో గ్రూప్ కంపెనీల్లో పెట్టుబడి పెట్టిన ఎల్ఐసీతో పాటు చిన్న మదుపరులు భారీగా నష్టపోయారు. హిండెన్ బర్గ్ నివేదికలో స్టాక్ మార్కెట్‌తో పాటు కార్పొరేట్ రంగం భారీ కుదుపునకు లోనైంది. ఈ విషయంలో దర్యాప్తు చేయాలని సెబీని ఆదేశించడంతో పాటు గత ఏడాది మార్చి 2న సుప్రీంకోర్టు ఓ నిపుణుల కమిటీని కూడా ఏర్పాటు చేసింది.

### సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకోవాలని..

ఈ నేపథ్యంలో సెబీ చైర్ పర్సన్‌పై హిండెన్ బర్గ్ చేసిన ఆరోపణల నిగ్గు తేల్చేందుకు జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)వేయాలని ప్రతి పక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అంతేకాక ఈ స్కాంను సుప్రీంకోర్టు స్వయంగా సుమోటోగా తీసుకోవాలని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ డిమాండ్ చేసింది. గతంలో అదానీ గ్రూప్ కంపెనీలపై హిండెన్ బర్గ్ నిర్దిష్ట ఆరోపణలు చేసినప్పుడు.. సుప్రీంకోర్టు స్వయంగా తన పర్యవేక్షణలో అదానీ గ్రూప్ కార్యకలాపాలపై నేరుగా విచారణ జరపకుండా "దొంగ చేతికి తాళాలు అప్పగించినట్లు" సెబీని విచారణ సంస్థగా దర్యాప్తు చేయమంది. ఇప్పుడు సాక్షాత్తు సెబీ చీఫ్ పైనే ఆరోపణలు వస్తున్న క్రమంలో ఈ మొత్తం వ్యవహారంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు వేగంగా జరపాలని మిగతా విపక్షాలు కూడా ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నాయి. అలాగే ఆమె డైరెక్టర్ పదవి నుండి తప్పుకొని విచారణకు సహకరించాలని విపక్షాలు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నాయి.

## కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ ఇవ్వలేం



న్యూఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్టయి తీహార్ జైలులో ఉంటున్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేయలేమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ఈ అంశంపై సీబీఐ ఈ నెల 23వ తేదీ లోపు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ తదుపరి కేసు విచారణను 23వ తేదీకి వాయిదా వేశారు. ఈ మేరకు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జలు భుయాన్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశాలు జారీచేసింది. కాగా, కేజ్రీవాల్ అనారోగ్య కారణాల దృష్ట్యా పిటిషన్‌ను తక్షణం విచారించాలంటూ ఆయన తరపు న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ చేసిన వినతిని అంగీరించింది. ఈ సందర్భంగా అభిషేక్ మాట్లాడుతూ, మనీలాండరింగ్ కింద కేజ్రీవాల్ జైల్లో ఉన్న సమయంలో సీబీఐ అరెస్టు చేసిందని తెలిపారు. దీనిపై విచారణ జరిపిన న్యాయమూర్తుల ధర్మాసనం ఎలాంటి ఉపశమనం ఇవ్వలేమని స్పష్టం చేసింది. అంతకుముందు ఆగస్టు 5వ తేదీన కేజ్రీవాల్ అరెస్టును ఢిల్లీ హైకోర్టు సమర్థించిన విషయం తెల్సిందే. ఆయన అరెస్టు చట్టబద్ధమైనదేనని తీర్పు చెప్పింది. సీబీఐ కేసులో ట్రయల్ కోర్టులో బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవాలని కేజ్రీవాల్‌కు సూచించింది. కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా సాక్ష్యాలు సేకరించిన తర్వాతే అరెస్టు జరిగిందని అభిప్రాయపడింది.

## ఏది లేకపోయినా అప్పు ఉంటే తీరుస్తాం..!



**హైదరాబాద్,** నేడు రెండు లక్షలు రైతు రుణ మాఫీ చేస్తున్నాము అని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఎవ్వరూ ఊహించని ఊహించని విధంగా రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని.. ప్రభుత్వంను ప్రజల ఆశీర్వదించాలి. నా జీవిత కోరిక నెరవేరింది. గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు రావాలనే కోరిక నెరవేరుతుంది. ఇంకా 70% పనులతో సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. టన్నెల్ లు పూర్తి చేసి పాలేరు కు నీళ్లు ఇస్తాం. కేవలం 80 రోజుల్లో వైరా రిజర్వాయర్కు నీరు అందిస్తున్నము. ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదని అనుకున్నారు కానీ వారి గొంతులో ఇప్పుడు పచ్చి వెలక్కాయబడింది. 9 నెలలు కాకముందే బిడ్డ పుట్టాలని ప్రతిపక్ష నాయకులు అనుకుంటున్నారు. చేతకాని వాగ్దానాలు చేసి రైతుని మోసం చేసే ప్రభుత్వం మాది కాదు. ఇప్పటికే కారు కూతలు కూశారు. అబద్ధపు మాటలతో ఇప్పటివరకు రైతులను మోసం చేశారు. ఇంకా రైతులు మోసపోరు. 18 వేల కోట్ల రూపాయలు రైతు రుణమాఫీ రిలీజ్ చేశాం మిగిలినవి కూడా రిలీజ్ చేస్తాం. తెల్లకార్డు లేకపోయినా పాసుబుక్ లేకపోయినా వారి పేరు మీద అప్పు ఉంటే తీరుస్తాం అని తుమ్మల పేర్కొన్నారు.

## "నిందితులను రక్షించే ప్రయత్నం".. కోల్‌కతా డాక్టర్ ఘటనలో మిత్రపక్షంపై విమర్శలు..



**న్యూఢిల్లీ,:** కోల్‌కతా వైద్యురాలి అత్యాచారం, హత్య ఘటనపై కాంగ్రెస్ నేతలు మెల్లిగా స్పందిస్తున్నారు. ప్రియాంకా గాంధీ వ్యాఖ్యానించిన ఒక రోజు తర్వాత ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కూడా స్పందించారు. మిత్రపక్షం తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై సుతిమెత్తగా విమర్శలు చేశారు. ఈ దారుణ ఘటనపై ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. "బాధితురాలికి న్యాయం చేయడానికి బదులుగా నిందితులను రక్షించే ప్రయత్నం. ఆస్పత్రి, స్థానిక పరిపాలనపై తీవ్రమైన ప్రశ్నల్ని లేవనెత్తుతోంది" అని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. "మెడికల్ కాలేజీ లాంటి చోట్ల కూడా డాక్టర్లకు భద్రత లేకపోతే తల్లిదండ్రులు తమ కూతుళ్లను చదువు కోసం ఎలా బయటకు పంపుతారని ఈ సంఘటన ఆలోచించేలా చేపింది. నిర్భయ కేసు తర్వాత చేసిన కఠిన చట్టాలు కూడా ఇలాంటి నేరాలను నిరోధించడంలో ఎందుకు విఫలమవుతున్నాయి..? హత్రాస్ నుంచి ఉన్నావ్, కథువా నుంచి కోల్‌కతా వరకు నిరంతరం పెరుగుతున్న మహిళలపై జరుగుతున్న సంఘటనలపై ప్రతీపక్షం, సమాజాంలోని ప్రతీ వర్గం తీవ్రమైన చర్చలు జరపాలి. ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలి" అని పోస్ట్‌లో పేర్కొన్నారు. కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ, ఆస్పత్రిలో 31 ఏళ్ల పీజీ ట్రైనీ వైద్యురాలు నైట్ డ్యూటీలో ఉండగా, ఆమెపై అత్యాచారం, హత్య జరిగాయి. శుక్రవారం ఉదయం కాలేజీలోని సెమినార్ హాలులో ఆమె మృతదేహం గాయాలతో నగ్నంగా కనిపించింది. ఈ ఘటన దేశవ్యాప్తంగా ఆందోళనల్ని పెంచింది. బెంగాల్‌లో తృణమూల్ పాలనపై, మమతా బెనర్జీపై బీజేపీ ఘటన జరిగిన తొలి రోజు నుంచి విమర్శలు గుప్పిస్తోంది. తాజాగా ఆలస్యమైనా కాంగ్రెస్ ఈ ఘటన గురించి మౌనాన్ని వీడింది. నిన్న ప్రియాంకాగాంధీ ఈ ఘటనను "హృదయ విదారకంగా" అభివర్ణించారు. వేగవంతమైన కఠినమైన చర్యలను తీసుకోవాలని మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని కోరారు. "కోల్‌కతాలోని ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీలో ట్రైనీ డాక్టర్‌పై లైంగిక దాడి మరియు హత్య హృదయ విదారకంగా ఉంది. పని ప్రదేశంలో మహిళల భద్రత చాలా పెద్ద సమస్య, దీనిపై తీవ్రమైన ప్రయత్నాలు అవసరం. బాధిత కుటుంబానికి త్వరితగతిన న్యాయం జరగాలి. కఠిన చర్యలు తీసుకోవాలని నేను రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను." అని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

## పిఠాపురంలో పవన్ కల్యాణ్‌కు షాకిచ్చిన టీడీపీ



**అమరావతి,:** పిఠాపురంలో జనసేనకు బిగ్ షాక్ తగిలింది. నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వంలో ప్రతీష్టాత్మకంగా తీసుకువచ్చిన అన్న క్యాంటీన్లలో పవన్ కల్యాణ్ ఫొటో లేకపోవడంతో జనసేన కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రం మొత్తం కూడా ఆగస్టు 15న అన్న క్యాంటీన్లను ప్రారంభించాలని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మొత్తం 183 అన్న క్యాంటీన్ల ప్రారంభానికి రంగం సిద్దమైంది. అయితే డొక్కా సీతమ్మ పేరుతో కూడా భవిష్యత్తులో క్యాంటీన్లు ప్రారంభిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రకటించారు. అయితే అందరికంటే ముందు పవన్ నియోజకవర్గం పిఠాపురంలో టీడీపీ నేత వర్మ అన్న క్యాంటీన్‌ను పునఃప్రారంభించేశారు. నియోజకవర్గ ఎమ్మెల్యే పవన్ కల్యాణ్‌తో సంప్రదించకుండానే అన్న క్యాంటీన్‌ను మొదలుపెట్టడంపై జనసేన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పవన్‌తో ఎలాంటి సంబంధం లేకుండా వర్మ ఈ క్యాంటీన్ ప్రారంభించారు. ఇది టీడీపీ కార్యక్రమంలా చేయడంతో జనసేన నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అన్న క్యాంటీన్‌పై కేవలం ఎన్టీఆర్, చంద్రబాబు ఫొటోలు మాత్రమే ఉండటంపై జనసేన నేతలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే లేకుండా ఇంత పెద్ద కార్యక్రమాన్ని ఎలా ప్రారంభిస్తారని వర్మను జనసేన కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయాన్ని తమ అధినేత దృష్టికి తీసుకువెళ్తామని జనసేన కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు. దీనిపై జనసేన నాయకులు ఆందోళన చేస్తున్నప్పటికి అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదు. దీంతో నియోజకవర్గంలో టీడీపీ , జనసేన పార్టీల మధ్య ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి.

## విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించండి: మంత్రి పొన్నం



**హైదరాబాద్,** తెలంగాణలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకుల పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు అధికంగా వస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. స్కూళ్లలో వాటర్ ట్యాంకులు శుభ్రం చేయాలని, తాగునీటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిల్లల హైట్, వెయిట్ రికార్డు చేయాలి. విద్యార్థులకు నాణ్యమైన మంచి పోషకాహారం అందించాలి. ఆహారం వండేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. పరిసరాల శుభ్రత, తరగతి గది హాస్టల్ గది శుభ్రతపై పిల్లలకి అవగాహన కల్పించాలి. పిల్లలకు హిమోగ్లోబిన్, విటమిన్-డి లాంటి పరీక్షలు నిర్వహించాలి. పాఠశాలలో ఆవరణలో శుభ్రంగా ఉంచాలని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ లను ఆదేశించారు. ఇటీవల జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం పెద్దపూర్ సాంఘిక సంక్షేమ పాఠశాలలో జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో ఉన్న గురుకుల పాఠశాలలను పర్యవేక్షించాలని సూచించారు.

# చావులంటే 'లెక్కే' లేదా



రాష్ట్రంలో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. జనాలు చిగురుటాకుల్లా వణికిపోతున్నారు. ఆసుపత్రుల నిండా కిక్కిరిసిపోతున్నారు. డెంగీ, వైరల్, మలేరియా జ్వరాలతో బెంబేలెత్తుతున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అయితే ప్రతి ఇంటిలోనూ ఒకరిద్దరు జ్వర పీడితులుంటున్నారు. గత ఐదునెలల్లో సుమారు 3వేలు డెంగీ, 6500 టైఫాయిడ్ కేసులు నమోదయ్యాయంటే సమస్య తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.ఈ జ్వరాలపై ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తున్నదా! చర్యలకు పూనుకుంటున్నదా! వైద్య సిబ్బందిని సన్నద్ధం చేస్తున్నదా! కొత్తగూడెం జిల్లాకు చెందిన 18 నెలల పాపకు మలేరియా ప్రబలింది. ఈ చిన్నారి ఐదారు రోజుల పాటు తీవ్ర జ్వరంతో బాధపడుతూ చివరకు వరంగల్ ఎంజీఎమ్లో చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచింది. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహంలో పదో తరగతి చదువుతున్న పూజ జ్వరంతో అవస్థ పడుతూ ఊరికి చేరింది. ఇంటివద్ద చికిత్స అందించినా తగ్గలేదు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్కు తరలిస్తుండగా మార్గ మధ్యలోనే 'నాన్న నన్ను కాపాడు' అంటూ ఆ తండ్రి ఒడిలోనే తనువు చాలించింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నంలో డెంగీతో ఓ చిన్నారి మృతి చెందాడు. ఇలా ఎన్నని చెప్పాలి! వైద్య సదుపాయంలేని గ్రామల పరిస్థితి మరీ అన్యాయంగా ఉంది. ఇలా జ్వరాలకు ప్రాణాలొదులుతున్న వారు కొందరైతే.. ఆస్పత్రులకు పరుగులు పెడుతున్నవారు ఎందరో. హైదరాబాద్ సహా అన్ని జిల్లాల్లోనూ వైరల్ జ్వరాలు, డెంగీ, మలేరియా, చికున్గున్యా, టైఫాయిడ్, గ్యాస్ట్రో ఎంటెరిటిస్ కేసులు భారీగా వస్తున్నాయి. రోగుల్లో ఎక్కువగా తీవ్రమైన చలిజ్వరం, భరించలేని కీళ్లు, ఒళ్లు నొప్పులు, జలుబు, దగ్గు లక్షణాలు అగుపిస్తున్నాయి. రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో డెంగీ, మలేరియాతో మరణాలు కూడా నమోదవుతున్నాయి. రాష్ట్రంలో ప్రధానంగా డెంగీ కోరలు చాస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా జనవరి నుంచి ఆగస్టు4 వరకు మొత్తం 2,847 డెంగీ కేసులు నమోదయ్యాయంటే డెంగీ తీవ్రత అర్థమవుతుంది. హైదరాబాద్లో 1101, ఖమ్మంలో 287, మేడ్చల్లో 268, సూర్యాపేటలో 217 డెంగీ కేసులొచ్చాయని కొన్ని లెక్కలు చెబుతున్నాయి. అలాగే జూలై 15నాటికి 6,500 టైఫాయిడ్, 31,124 గ్యాస్ట్రో ఎంటెరిటిస్, 140మలేరియా కేసులు నమోదయ్యాయి. ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో గత పదిరోజుల్లో కొత్తగా 35 డెంగీ కేసులొచ్చాయి. ఉమ్మడి జిల్లా పరిధిలో రెండు నెలల్లో 10809 జ్వరాల కేసులు నమోదయ్యాయి. అయితే డెంగీ, మలేరియా మరణాలను వైద్య ఆరోగ్యశాఖ లెక్కల్లో చూపడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. అలాగే ప్రయివేటు ఆస్పత్రుల్లో వచ్చే కేసులు, మరణాలు కూడా అసలు లెక్కల్లోకే రావడం లేదనే ఆరోపణలూ ఉన్నాయి. అవి కూడా కలిపితే కేసుల సంఖ్య రెట్టింపు ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇక గురుకుల హాస్టళ్లలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. వందల మంది విద్యార్థులు జ్వరాలతో బాధపడుతున్నారు. ఇప్పటికే 36 మంది చనిపోయినట్టు తెలుస్తోంది. కొన్ని రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు, గుంతల్లో వర్షం నీరు అలాగే నిల్వ ఉండిపోతున్నాయి. పరిసరాల అపరిశుభ్రతతో దోమల బెడద పెరిగి జ్వరాలు అంటుకుంటున్నాయి. చికిత్సకోసం సర్కారు ఆస్పత్రులకు జనం పోటెత్తుండటంతో అవి రోగులతో నిండిపోతున్నాయి. అక్కడ పడకలు దొరక్కపోవడంతో దిక్కుతోచక ప్రైవేటు ఆస్పత్రులకు ఆశ్రయిస్తున్నారు. ఇలా అన్ని ఆస్పత్రుల్లో ఓపీ, ఐపీ భారీగా పెరిగి నట్లు వైద్యులు చెబుతున్నారు. ఇక స్థోమత లేని కొందరు ఇంటి వద్దే చికిత్స పొందుతూ, పరిస్థితి విషమించి ప్రాణాలు విడుస్తున్నారు. అయితే రాష్ట్రంలో రెండు వేల మలేరియా పీడిత గ్రామాలుగా ప్రభుత్వం ఈపాటికే గుర్తించింది. ఇందులో వెయ్యి గ్రామాలు ఖమ్మం జిల్లాలోనే ఉన్నాయి. ముందే గుర్తించినా ముందస్తు చర్యలు మాత్రం చేపట్టకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం. నమోదవుతున్న జ్వరాల సంఖ్య పరిశీలిస్తే ప్రభుత్వం ప్రజారోగ్యంపై దృష్టి పెట్టడం లేదనేది స్పష్టం. వాస్తవానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి 45 రోజులకు ఫాగింగ్ చేయాల్సి వుంది. డెంగీ ప్రభావిత జిల్లాల్లోనైతే ఇంతకన్నా తక్కువ వ్యవధిలోనే ఫాగింగ్, స్ప్రేయింగ్ చేయాలి. ఈ విషయాన్ని ప్రజారోగ్య శాఖ పూర్తిగా విస్మరించింది. ఇక పల్లెల్లో నిధుల్లేక పారిశుధ్య పనులు అటకెక్కాయి. కనీసం బ్లీచింగైనా వేసే స్థితి లేదు. పీహెచ్సీలు, సబ్సెంటర్లో మందులు కూడా ఉండటం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు ఆరోగ్య శాఖ ముందస్తు కార్యా చరణ చేపట్టకపోవడం, కనీస ఔషధాలు అందుబాటులో ఉంచుకోకపోవడమే సమస్య తీవ్రతకు ప్రధాన కారణం. ఇప్పటికైనా సర్కారు ప్రజారోగ్య శాఖను అప్రమత్తం చేయాలి. యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి.

# సీబీఐ దర్యాప్తే సరైంది!




దేశవ్యాప్తంగా వైద్యవర్గాల్లో తీవ్ర ఆగ్రహావేశాలు రగిల్చిన కోల్‌కతా వైద్య కళాశాల అనుబంధ ఆస్పత్రి ఉదంతంపై సీబీఐ దర్యాప్తునకు కోల్‌కతా హైకోర్టు మంగళవారం ఆదేశాలివ్వటం అన్ని విధాలా సబబైనది. జూనియర్ డాక్టర్‌గా పనిచేస్తున్న పీజీ విద్యార్థిని మొన్న శుక్రవారం వేకువ జామున ఒక దుండగుడి అఘాయిత్యానికి బలైంది. ఈ కేసు విషయంలో గత అయిదురోజులుగా పోలీసులు వ్యవహరిస్తున్న తీరు ప్రజల్లో సందేహాలు తీర్చకపోగా... మరిన్ని అనుమానాలకు తావిచ్చింది. దుండగుడిని అరెస్టు చేశామంటున్న పోలీసుల ప్రకటనపై అటు మెడికో కుటుంబ సభ్యులు, ఇటు వైద్య విద్యార్థులు, సిబ్బంది సంతృప్తి చెందలేదు. హత్య, అత్యాచారం ఉదంతంలో కచ్చితంగా ఇతరుల ప్రమేయం ఉందని మొత్తుకున్నారు. కానీ పోలీసులు పట్టనట్టే ఉన్నారు. అసలు ఆస్పత్రి పాలకవర్గం, లేదా ప్రిన్సిపాల్ ఇంతవరకూ ఈ ఉదంతంలో ఫిర్యాదు దాఖలు చేయలేదు. కనీసం వారిని పిలిచి ప్రశ్నించినవారూ లేరు. ఆరు రోజుల్లో... అంటే వచ్చే ఆదివారంలోగా నిగ్గు తేల్చకపోతే కేసును సీబీఐకి అప్పగిస్తానని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హెచ్చ రించారు. కానీ హైకోర్టు భిన్నంగా ఆలోచించింది. ఇందులో జాప్యం జరిగినకొద్దీ సాక్ష్యాధారాలు మాయమవుతాయని, దోషులు తప్పించుకునే అవకాశం ఉన్నదని భావించింది. కొన్ని నేరాలు సమాజాన్ని తీవ్రంగా కలచివేస్తాయి. మనుషులుగా అసలు మన ఉనికిపైనే సందేహం రేకెత్తిస్తాయి. సరిగ్గా పన్నెండేళ్ల క్రితం దేశరాజధాని ఢిల్లీలో చోటుచేసుకున్న నిర్భయ ఉదంతం అటువంటిదే! ప్రజలంతా ఉద్యమించిన పర్యవసానంగా ఆ విషయంలో నాటి కేంద్ర ప్రభుత్వం చురుగ్గా కదిలి కఠినమైన చట్టాన్ని తీసుకొచ్చింది. నేరగాళ్లకు ఉరితో సహా కఠినశిక్షలు అమలుచేసింది. కానీ ఆ తర్వాత కూడా నేరాలు తగ్గలేదు. దీనికి కారణం కేవలం ప్రభుత్వాల అలసత్వం మాత్రమే! నేరగాళ్లను వెనువెంటనే శిక్షించేలా పకడ్బందీ దర్యాప్తు జరగకపోవటం అన్ని చోట్లా కనబడుతోంది. కేవలం చట్టాలు మాత్రమే సరిపోవనీ, వాటిపై అవగాహన కల్పించి, ఆపత్కాలంలో మహిళలు తక్షణం ఆశ్రయించే సదుపాయం అమల్లోకి తేవాలని ప్రభుత్వాలు అను కోలేదు. తెలంగాణలో షీ టీమ్స్ అయినా, ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన దిశ యాప్, దిశ చట్టమైనా మహిళలకు ఎంతో తోడ్పాటుగా నిలిచాయి. ముఖ్యంగా ఏపీలో దిశ యాప్ వల్ల నేరాలను నివారించిన సందర్భాలు కూడా ఉన్నాయి. కోల్‌కతా ఆస్పత్రిలో ఉన్న అస్తవ్యస్త పరిస్థితి ఆశ్చర్యం కలిగిస్తుంది. ఒకపక్క దేశవ్యాప్తంగా లైంగిక నేరాలు పెరిగాయని తెలుస్తూనే ఉన్నా మహిళా సిబ్బంది భద్రతకూ, రక్షణకూ ఆస్పత్రి ఎలాంటి చర్యలూ తీసుకోలేదని అక్కడి పరిస్థితులు చూస్తే అర్థమవుతోంది. నేరగాడు సంజయ్ రాయ్ పోలీస్ వలంటీర్‌గా ఉంటూ ఆస్పత్రిలో ఎక్కడికైనా యథేచ్ఛగా వెళ్తాడని అందరూ చెబుతున్న మాట. ఆఖరికి మహిళా వైద్య సిబ్బంది విశ్రాంతి తీసుకునే ప్రాంతానికి కూడా నిశిరాత్రి అతగాడు వెళ్లగలిగాడంటే ఆశ్చర్యం కలుగుతుంది. ఆ జూనియర్ డాక్టర్ 36 గంటలు అవిశ్రాంతంగా రోగులకు సేవలందించి అలసి నిదిరిస్తున్న వేళ నేరగాడు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడని తోటి సిబ్బంది అంటున్నారు. ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాలు జరిగినప్పుడు సేవలందించటానికి నమోదు చేసుకున్న నేరగాడికి ఆస్పత్రిలో సంచరించే స్వేచ్ఛ ఎవరిచ్చారో తేలాల్సివుంది. గర్భిణి అయిన భార్యను హింసించిన ఉదంతంలో వచ్చిన ఫిర్యాదుపై రెండేళ్లుగా పోలీసులు పట్టించుకోలేదంటే అతగాడి పలుకుబడిని అంచనావేయొచ్చు. అప్పుడే చర్య తీసుకుంటే ఈ ఘోరం జరిగేదా? తమ కుటుంబాల్లో వైద్య అవస రాలున్నప్పుడల్లా ఆస్పత్రిలో అన్నీ అందేలా చూస్తున్నాడన్న ఏకైక కారణంతో పోలీసులు అతడిని చూసీచూడనట్టు వదిలేశారని చాలామంది చెబుతున్న మాట. తాము తీసుకున్న వలంటీర్ల నడవడి ఎలావుంటున్నదో, వారిని కొనసాగించాలో లేదో సమీక్షించుకునే సంస్కృతి లేకపోవటం ఎటువంటి ఘోరాలకూ, నేరాలకూ దారితీస్తుందో అంచనా వేయలేనంత స్థితిలో పోలీసులుండటం ఆశ్చర్య కరం. నిజానికి లోతైన దర్యాప్తు జరిగితే తమ లోపాలు కూడా బయటపడతాయన్న ఏకైక కారణంతోనే గత అయిదురోజులుగా కోల్‌కతా పోలీసులు దర్యాప్తు డ్రామా కొనసాగిస్తున్నారనుకోవాలి. చదువు పూర్తయ్యాక ఇతర రంగాల్లో వెనువెంటనే స్థిరపడే అవకాశం ఉన్నా దాన్ని కాదనుకుని పలువురు విద్యార్థులు ఎన్నో సవాళ్లతో కూడిన, దీర్ఘకాలం పట్టే వైద్యవిద్యకు మొగ్గుచూపుతారు. సమాజం పట్లా, మనుషుల పట్లా ఎంతో సేవాభావం, ప్రేమ ఉంటే తప్ప ఇది సాధ్యంకాదు. కానీ అలాంటివారికి ఆ రంగంలో సరైన గౌరవ మర్యాదలు లభిస్తున్నాయా? వారి భద్రతకు సక్రమమైన చర్యలు తీసుకుంటున్నారా? ఈ విషయంలో జూనియర్ డాక్టర్లు తరచు చెప్పే అంశాలు అంత సంతృప్తికరంగా లేవు. వారి శ్రమకు తగ్గ వేతనాలు అందవు. అవి కూడా నిర్దిష్ట సమయానికి రాని దుఃస్థితి చాలాచోట్ల ఉంటున్నది. వేళకాని వేళల్లో సైతం అవిశ్రాంతంగా పనిచేసేవారికి కనీసం కాసే పయినా భద్రంగా నిద్రపోయే సౌకర్యం ఆస్పత్రి పాలకవర్గం కల్పించలేకపోయిందంటే, ఆ విష యంలో సీనియర్లు శ్రద్ధ పెట్టలేదంటే ఏమనుకోవాలి? పెత్తనం చలాయించటానికి ఉబలాటపడే వారు తాము కూడా ఒకప్పుడు జూనియర్లమనీ, వారిని కంటికి రెప్పలా చూసుకోవాలనీ భావించక పోవటం విషాదం. సహ సిబ్బంది పట్లా, వారి దురవస్థలపట్లా సహానుభూతి లేనివారి వల్లే ఇలాంటి దురంతాలు చోటు చేసుకుంటున్నాయి. కోల్‌కతా ఆస్పత్రి ఉదంతమైనా అటువంటి వారి కళ్లు తెరిపించాలి. వైద్యసిబ్బంది రక్షణకూ, భద్రతకూ దేశవ్యాప్తంగా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలి.

# న్యాయం. ఖరీదైన వ్యవహారం!




భూములను కబ్జా చేసే భూ బకాసురులను ఎదుర్కోలేక డబ్బు, అధికార మదంతో విర్రవీగే వారిని తట్టుకోలేక న్యాయాన్ని మరిచిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రోజువారీ కూలీ పోతుందని సమయం తీయలేక, పేదరికంతో డబ్బులు ఖర్చు పెట్టలేక న్యాయస్థానాల్లో పోరాడలేని స్థితి వచ్చింది. సంవత్సరాల తరబడి సాగే విచారణలు, కోర్టు ఫీజులు ఇలా అనేక అంశాలు మోయలేని భారంగా మారుతున్నాయి. ఇంత ఖర్చును భరించి న్యాయం పొందాలంటే నిరుపేదలు, సామా న్యులకు సాధ్యం కావడం లేదు. అందరూ సమానమని, అందరికీ న్యాయం పొందే ప్రాథమిక హక్కు ఉందని భారత రాజ్యాంగంలో స్పష్టంగా ఉన్నది. అయితే ఆర్థిక అసమానతలు, కుల వివక్ష, పేదరికం, నిరక్షరాస్యత, అధిక జనాభా, నిరుద్యోగ సమస్యల కారణంగా పేదలకు న్యాయం సత్వరం అందడం లేదని చరిత్ర చెబుతున్న వాస్తవం. ప్రముఖ లాయర్లు రూ.10 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు ఫీజు వసూలు చేస్తున్నారని గతంలో కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పని చేసిన కిరణ్ రిజిజు అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ప్రధాన నగరాల్లో ప్రత్యేకంగా 'లా ఫిమ్స్' ఏర్పాటు చేస్తున్నారు. న్యాయవాద వృత్తిని కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లారు. దీనిపై రిటైర్డ్ జస్టిస్ ఎన్వీ రమణ ఓ ప్రోగ్రామ్‌లో స్పందించారు. లాయర్లకు కొత్త కంపెనీలు అవకాశాలు కల్పిస్తున్నాయని, లా కంపెనీలు రావడం వల్ల యువకులు ఈ ప్రొఫెషన్‌లోకి వస్తున్నారని అన్నారు. కానీ దీని వల్ల సామాన్యులకు న్యాయం దూరం అవుతోందని, వాళ్లు ఆ కార్పొరేట్ ఫీజులు భరించలేరని పేర్కొన్నారు. న్యాయస్థానాల ద్వారా న్యాయం పొందడం ప్రస్తుతం ఖరీదైన వ్యవహారంగా మారింది. కోర్టు రుసుము, న్యాయవాది ఫీజు, ఇతర ఖర్చులను భరించాల్సి ఉంటుంది. దీంతో తనకు జరిగిన అన్యాయంపై న్యాయస్థానాల ద్వారా పరిష్కారం పొందడం పేద ప్రజలకు సాధ్యం కావడం లేదు. దేశ జనాభాలో అధిక శాతం మంది పేదరికంలో జీవిస్తున్నారు. అంతేకాకుండా వారికి కోర్టు విధానాలపై సరైన అవగాహన ఉండడం లేదు. కోర్టులు, కేసులు అనగానే భయాందోళనకు గురికావాల్సిన స్థితి. దీంతో న్యాయం అందని ద్రాక్షలా మారింది. న్యాయం ఆలస్యం కావడం కూడా ఒక శిక్షేనని గుర్తించాల్సిన అవసరముంది. పెద్దలకు ఒక సమస్య చిన్నగానే కనిపించినా.. అది పేదలకు పెద్ద సమస్యేననే విషయాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరముంది. లాయర్‌ను పెట్టుకునే ఆర్థిక స్తోమత లేని వారికి ప్రభుత్వమే ఉచితంగా న్యాయ సహాయం అందిస్తుంది. దీని కోసం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ పని చేస్తుంది. అయితే దీనిపై సామాన్య ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన ఉండడం లేదు. పరిమితి లోపు వార్షికాదాయం ఉన్న వారు ఈ సంస్థ ద్వారా కింది స్థాయి కోర్టు నుంచీ సుప్రీం కోర్టు వరకు తమ కేసులు వాదించుకోవడానికి ఉచితంగా న్యాయ సహాయం పొందే వీలుంది. మహిళలు తమ వార్షికా దాయంతో సంబంధం లేకుండా ఎవరైనా సరే ఉచితంగా న్యాయ సేవలు పొందవచ్చు. ఇక్కడ దరఖాస్తు చేసుకుంటే.. అన్నీ పరిశీలించాక.. సంస్థ కేసును వాదించడానికి ఒక లాయర్‌ను నియమిస్తుంది. కోర్టు ఫీజులు, సాక్షులకు సంబంధించిన వ్యయాలు, ఆ కేసుకు సంబంధించి మరే ఇతరత్రా సమంజసమైన ఖర్చులు భరిస్తుంది. అప్పీలు మెమో, అభ్యర్థనలు, కేసుకు సంబంధించిన డాక్యుమెంట్ల అనువాదం, అచ్చువేయడం తదితర పనులకు సాయం చేస్తుంది. కేసు విచారణకు సంబంధించి అవసరమైన ఇతర కేసులకు సంబంధించి తీర్పుల కాపీలు, ఉత్తర్వులు, సాక్ష్యాలకు సంబంధించి నోట్స్ ఇతరత్రా పత్రాలను సిద్ధం చేసి సమకూర్చి పెడుతుంది. ఉచిత న్యాయ సేవలు పొందాలను కునేవారు తమ కేసు ఏ కోర్టు పరిధిలోకి వస్తుందో తెలుసుకుని అక్కడి న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ లోనూ దరఖాస్తు చేసుకునే వీలుంది.





# టెలివిజన్ బ్యూటీ గ్లామర్ డోస్..
# రెండు కళ్ళు సరిపోవేమో..



టెలివిజన్ ప్రపంచంలో కొంత మంది నటీమణులు తమ గ్లామర్‌తో ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్నారు. ఆ లిస్ట్‌లో జ్యోతి రాయ్ కూడా ముందున్నా పేరు. టెలివిజన్ ప్రపంచంలో 'జగతి' పాత్ర ద్వారా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన జ్యోతి రాయ్, ప్రస్తుతం సోషల్ మీడియాలో తన గ్లామర్ ఫోటోలతో సంచలనం సృష్టిస్తుంది. జ్యోతి ఇటీవల సుకు పూర్వాజ్ అనే దర్శకుడితో ప్రేమ వివాహం చేసుకొని తన పేరును జ్యోతి పూర్వాజ్‌గా మార్చుకున్న విషయం తెలిసిందే. తన కొత్త పేరు, కొత్త లుక్‌తో ఆమె మరింత ఆకట్టుకుంటోంది. ఇటీవల, ఆమె మినీ డ్రెస్సులో పోస్ట్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అయ్యాయి. టాటూ అందాలు చూసేందుకు రెండు కళ్ళు సరిపోవడం లేదని ఫాలోవర్స్ పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు.

ఈ కొత్త లుక్ లో ఆమె మరింత అందంగా మెరుస్తున్నట్లు పలువురు నెటిజన్లు అభిప్రాయ పడుతున్నారు. జ్యోతి కెరీర్ విషయానికి వస్తే, 'గుప్పెడంత మనసు' సీరియల్ ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఆమె, తరువాత సోషల్ మీడియా ద్వారా యూత్‌ను ఆకర్షించింది. జ్యోతి, తన భర్త సుకు పూర్వాజ్‌తో కలిసి ప్రముఖ చిత్ర దర్శకుడు రూపొందిస్తున్న 'ఏ మాస్టర్ పీస్' చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్రలో నటిస్తోంది. ఈ చిత్రం జయవంతమైతే, జ్యోతి కెరీర్‌కు కొత్త ఒరవడి తీసుకురావచ్చు. ప్రస్తుతం, ఆమె వెబ్ సిరీస్‌లు, సినిమాలతో బిజీగా ఉన్నా, తన గ్లామర్‌తో కూడా ప్రేక్షకులను ఆకర్షించడంలో ముందంజలో ఉంది. భవిష్యత్తులో హీరోయిన్‌గా స్థిరపడాలన్న లక్ష్యంతో ఈ సుందరి కృషి చేస్తోంది. మరి భవిష్యత్తులో ఆమెకు ఎలాంటి అవకాశాలు అందుతాయో చూడాలి.



# భంగిలిమలతో మతులు చెడగొడుతోంది ముంబై బ్యూటీ






ప్రగ్యా జైశ్వాల్ కెరీర్ జర్నీ, లేటెస్ట్ ప్రయత్నాల గురించి తెలిసిందే. మూడు అడుగులు ముందుకు నాలుగు అడుగులు వెనక్కి ఈ ప్రయాణం అలా సాగుతూనే ఉంది. అందం ప్రతిభ ఉన్నా లక్ మాత్రం కలిసి రావడం లేదు. ఇటీవల బాలకృష్ణ, సల్మాన్ ఖాన్ లాంటి అగ్ర హీరోలు అవకాశాలు కల్పించినా తనకు మాత్రం గుర్తింపు లేకుండా పోయింది. అయినా ఈ బ్యూటీ ఎంతమాత్రం నిరాశ చెందక నటిగా తన పోరాటాన్ని కొన సాగిస్తోంది. ఇప్పటికీ నెటిజనుల్లో రక రకాల కారణాలతో నిరంతరం చర్చల్లోకొస్తోంది. ముఖ్యంగా ప్రగ్య సోషల్ మీడియా పోస్టులు వేగంగా వైరల్ అవు తున్నాయి. బోల్డ్ బ్యూ టీ అన్ లిమిటెడ్ బోల్డ్ ఫోటో ట్రీట్ కి భారీ ఫాలో యింగ్ ఏర్పడింది. తాజాగా ఈ ముంబై బ్యూటీ షేర్ చేసిన ఓ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వేగంగా దూసుకెళుతోంది. బ్రౌన్ కలర్ థై హై స్లిట్ ఫ్రాకులో ప్రగ్య టూమచ్ హాలిగా కనిపిస్తోంది. హాఫ్ షోల్డర్ డిజైన్ గ్లామ్ కంటెంట్ ని పీక్స్ కి చేర్చింది. ప్రగ్య రకరకాల భంగిమలతో మతులు చెడగొట్టింది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్స్ ఇంటర్నెట్ లో వేగంగా వైరల్ అయిపోతున్నాయి. లైక్ లు క్లిక్ లు హోరెత్తుతున్నాయి. ప్రగ్యా జైస్వాల్ ఆగస్ట్ 15న విడుదల కానున్న %-%ఖేల్ ఖేల్ మే%-% చిత్రంతో మరోసారి లక్ చెక్ చేసుకుంటోంది. ఈ సినిమా విజయం తనకు చాలా కీలకం. ఈ సినిమాకి కథను అందించిన ముదస్సర్ అజీజ్ నిర్మాణ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అక్షయ్ కుమార్, అమ్మీ విర్క్, వాణి కపూర్, తాప్సీ పన్ను, ఫర్దీన్ ఖాన్ తదితరులు ఇందులో నటించారు. ఇది వైట్ వరల్డ్ ప్రొడక్షన్స్, వాకావో ఫిల్మ్స్, టి-సిరీస్ ఫిల్మ్స్ ఆధ్వర్యంలో తెరకెక్కింది. తనిష్క్ బాగ్చి, రోచక్ కోహ్లి సహా పలువురు సంగీత దర్శకులు సౌండ్‌ట్రాక్ కోసం పని చేసారు. ప్రగ్య మరోవైపు ఎన్బీకే 109 - టైసన్ నాయుడు అనే రెండు తెలుగు చిత్రాలలో పని చేస్తోంది.

# డీసెంట్ లుక్ లో కూల్ గా కపూర్ బ్యూటీ!





బాలీవుడ్ బ్యూటీ వాణీకపూర్ ఇన్ స్టాని హీటెక్కించడంలో తనదైన మార్క్ వేస్తుంది. ఎప్పటికప్పుడు సొగసైన ఫోటోలతో మంటలు రేపడం సొగసరి ప్రత్యేకత. అల్ట్రా మోడ్రన్ దుస్తుల్లోనూ అగ్గిరాజేస్తుంది. మార్కెట్ లో న్యూ ట్రెండ్స్ ని పరిచయం చేయడంలోనూ ముందుంటుంది. సినిమాల కన్నా అధిక ఆదాయాన్ని ఇన్ స్టా ద్వారానే సంపాదిస్తుంది. భామలందరకి కంటే వాణీ కపూర్ ఆ లిస్ట్ లో ముందు వరుసలో ఉందంటే? అతిశయోక్తి కాదు. ఎప్పటికప్పుడు వాణీలో వేడిని ఆవిష్కరిస్తూ ఇన్ స్టా ఫాలోవర్స్ ని అంతకంతకు రెట్టింపు చేసుకుంటుంది. దీంతో ఆదాయం అంతే పెరుగుతుంది. తాజాగా అమ్మడు మరో ఫోటోతో నెటి జనుల ముందుకొచ్చే సింది. ఇదిగో ఇక్కడిలా వాణీ డీసెంట్ లో లుక్ కూల్ గా కనిపిస్తుంది. పువ్వుల సారీపై నలుపురు రంగు రవి ధరించి ఆకర్షణీయంగా ముస్తాబైంది. నెక్ ని క్లీన్ గా ఉంచుతూ...చెవులకు అందమైన దిద్దులతో అలంకరించింది. సారీ ని మ్యాచ్ చేస్తూ పర్ఫెక్ట్ మ్యాకప్ తో లుక్ ఎంతో బ్యాలెన్సింగ్ గా ఉంది. వాణీ అంటే హైట్...కలర్ గురించి చెప్పాల్సిన పనిలేదు. కెమెరాకి ఎలాంటి భంగిమల్లో ఫోజులిచ్చినా? కెమెరా కన్ను వాటిని పట్టుకోకపోయినా? వాణీ ఐస్ మాత్రం సంథింగ్ స్పెషల్ గా ఫోకస్ అవుతుంటాయి. కపూర్ బ్యూటీ మంచి హైట్ కావడంతో కెమెరా యాంగిల్స్ కి ఎంతో కంఫర్ట్ బుల్ గా ఉంటుంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. కపూర్ బ్యూటీని అభిమానులు ఇలా చూసిచాల రోజులు అవుతుంది . ఇక అమ్మడి కెరీర్ సంగతి చూస్తే గత ఏడాది ఖాళీగానే ఉంది. ఈ ఏడాది మాత్లా రోజు లవుతుంది. దీంతో అమ్మడిపై అభిమానమంతా కామెంట్ల రూపంలోతెలియజేస్తున్నారం %-%ఖేల్ ఖేల్ మే%-% చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతుంది. అలాగే మరో చిత్రం %-%రెయిడ్ -2%-% షూటింగ్ కూడా పూర్తి చేసింది. మరో సినిమా ఆన్ సెట్స్ లో ఉంది.

# మోనాలిసాకు అయినా మతి చెడేలా





అవును.. మోనాలిసా అంతటి అందగత్తెకు అయినా మతి చెడటం ఖాయం. అంతందంగా కనిపిస్తోంది ఈ ఫోటోగ్రాఫ్. ఇందులో ఉన్న ముద్దుగుమ్మ మరెవరో కాదు.. ది గ్రేట్ దిశా పటానీ. సోషల్ మీడియాల్లో వైరల్ గా షేర్ అవుతున్న దిశా లేటెస్ట్ ఫోటోషూట్ ఇతర ఫోటోషూట్ల కంటే సంథింగ్ స్పెషల్ గా ఆకర్షిస్తోంది. ఒక బికినీపై ఉల్లి పొరలాంటి డ్రెస్ ధరించిన దిశా పటానీ సమ్మోహన రూపానికి ఫిదా కాని వారు లేనే లేరు. ప్రస్తుతం ఈ అందమైన ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లో అగ్గి రాజేస్తోంది. దిశా వాస్తవానికి మోనాలిసాను తలపిస్తోంది! అంటూ అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రఖ్యాత చిత్రకారుడు లియోనార్డో డావిన్సీ మోనాలిసా చిత్తరువును పెయింటింగ్ చేసారు. ఈ పెయింటింగ్ ఒక అందమైన ఆడబొమ్మ. అదే అందం.. మోము.. ముక్కు తీరు.. అవే కళ్లు! అంటూ ఇప్పుడు దిశా పటానీ ఫోటోగ్రాఫ్ ని వీక్షించిన అభిమానులు కవితలు అల్లుతున్నారు.

### మోనాలిసా కథ ఇదీ:

మోనాలిసా ఒక మహిళ ఫోటో. ఒక సంపన్న ఫ్లోరెంటైన్ వ్యాపారి ఫ్రాన్సిస్కో డెల్ గియోకోండో భార్య అని చరిత్రకారులు నమ్ముతారు. ఈ పెయింటింగ్ ను ప్రత్యామ్నాయంగా జియోకొండ అని కూడా పిలుస్తారు. ఆమె పేరు లిసా గెరార్డిని. 1479లో జన్మించింది. పాత కులీన ఇటాలియన్ కుటుంబానికి చెందిన యువతి. ఆమె 1495లో ఫ్రాన్సిస్కో డెల్ జియోకోండోను వివాహం చేసుకుంది. ఈ దంపతులకు ఆరుగురు పిల్లలు ఉన్నారు. 1516లో ఫ్రాన్సిస్కో తన భార్య చిత్రపటాన్ని పెయింటింగ్ చేయాల్సిందిగా లియోనార్డో డా విన్సీని నియమించుకున్నాడు. చిత్రకారుడు డావిన్సీ ఫ్లోరెన్స్‌లో పనిని ప్రారంభించాడు. కింగ్ ఫ్రాన్సిస్ %×% ఆహ్వానం తర్వాత అతడు ఫ్

**రాన్స్‌లో పెయింటింగ్ (డ్రాయింగ్)ను కొనసాగించాడు. డావిన్సీ 1517లో మరణించాడు.**

అతడి మరణం తర్వాత ఈ పెయింటింగ్ ఒక ఫజిల్ గా మారింది. పెయింటింగ్‌పై అతడి సంతకం లేదు.. తేదీ కూడా లేదు. డా విన్సీ పేపర్‌లలో కమీషన్ పరిశీలనలో ఎటువంటి రికార్డు లేదు. మోనాలిసా అనే పేరు డావిన్సీ మరణించిన 31 సంవత్సరాల తర్వాత 16వ శతాబ్దం మధ్యలో జార్జియో వసారి రాసిన డావిన్సీ జీవిత చరిత్ర పుస్తకంలో కనుగొన్నారు. డావిన్సీ కొన్నిసార్లు తన పెయింటింగ్స్ లో వాస్తవాన్ని కల్పనతో మిళితం చేసేవాడు. కాబట్టి మోనాలిసా గుర్తింపు ఇప్పటికీ సందేహాస్పదమైనదిగా చర్చల్లో ఉంది.